


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 268 | బుధవారం 07 - 10 -2026 | పేజీలు : 12 | వెల-3




## 100 కోట్ల ప్రయాణాలతో స్త్రీ శక్తి

**చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం**

- స్త్రీశక్తి పథకం కింద 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు పూర్తి
- రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
- ఈ పథకం ద్వారా మహిళలకు రూ.3,550 కోట్ల ఆదా జరిగిందన్న సీఎం
- మహిళలతో పాటు ఆర్టీసీ సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు

2లో

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు. ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృ మూర్తుల ఆమోదంతోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభమైన స్త్రీశక్తి పథకం, 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలను పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారంటే ఈ పథకం వారి జీవితాల్లో ఎంతగా భాగమైపోయిందో అర్థమవుతోంది" అని తెలిపారు.

## విజయ్‌కి భయపడుతున్నారా? రాహుల్ గాంధీని నిలదీసిన డీఎంకే



- సీఈసీకి వ్యతిరేకంగా ఢిల్లీలో విపక్షాల నిరసన
- రాహుల్ గాంధీని సూటిగా ప్రశ్నించిన డీఎంకే
- తమిళనాడు ఓటర్ల జాబితాపై వైఖరి చెప్పాలని డిమాండ్
- నటుడు విజయ్‌కి భయపడుతున్నారా అని ఘాటు విమర్శలు

2లో

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా విపక్షాలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వం వహిస్తున్న వేళ, ఆయనకు ఊహించని రాజకీయ సెగ తగిలింది. ఒకప్పటి మిత్రపక్షమైన తమిళనాడుకు చెందిన డీఎంకే పార్టీ, రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించింది. డీఎంకే నేత శరవణన్ అన్నదురై సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీని సూటిగా ప్రశ్నించారు. "తమిళనాడులో ఎస్ఐఆర్ ద్వారా ఓటర్ల తొలగింపుపై రాహుల్ గాంధీ వైఖరి ఏమిటి? 'సర్' అనంతరం ఎన్నికైన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయాలన్న మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలను ఆయన ఎందుకు సమర్థించడం లేదు? తమిళనాడులో 'సర్' గురించి మాట్లాడటానికి విజయ్‌కి భయపడుతున్నారా? ఇది ఎంతటి ద్వంద్వ నీతి" అని తన పోస్టులో ఘాటుగా విమర్శించారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టులో న్యాయపోరాటం..

**34 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం**



- ఎంపిరికల్ డేటాతో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం
- బీసీలకు 16,800 రాజకీయ అవకాశాలు దక్కుతాయి
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- న్యాయ నిపుణులతో చర్చించిన మంత్రుల బృందం

2లో

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయపోరాటాన్ని కొనసాగిస్తోంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించి రిజర్వేషన్లను సాధించేందుకు కృషి చేస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. న్యూఢిల్లీలోని ఏపీ భవన్ గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి ఆయన మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.

**సుప్రీంకోర్టులో బలమైన వాదనలు** బీసీ రిజర్వేషన్లపై 50 శాతం పరిమితికి సంబంధించిన న్యాయపరమైన అంశాలను అధిగమించేందుకు అవసరమైన ఎంపిరికల్ డేటాతో సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని

## శ్రీశైలం దేవీ శరన్నవరాత్రులకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు ఆహ్వానం

- శ్రీశైలంలో దసరా ఉత్సవాలు
- అక్టోబర్ 11 నుంచి 20 వరకు పది రోజుల పాటు వేడుకలు
- తొమ్మిది రోజుల పాటు నవదుర్గ రూపాల్లో దర్శనమివ్వనున్న భ్రమరాంబిక

2లో



## మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

- ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత
- వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన

2లో





## పదవుల కోసం ఫైట్

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సై అంటున్న క్యాడర్
- ఆర్థిక వనరులు, సామాజిక సమతూకం అంటున్న ఎమ్మెల్యేలు
- రాజీ లేదు.. రెబల్‌కు సిద్ధమంటున్న కొందరు
- కూటమి పార్టీల్లో పరిస్థితి ఇదీ..
- ముఖ్యంగా టీడీపీలోనే అధికంగా పోటీ
- డబ్బుంటేనే ముందుకు రండి అంటున్న వైసీపీ

2లో

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన పార్టీల తరఫున పోటీ చేసేందుకు క్యాడర్ సై అంటోంది. పంచాయతీ వార్డు సభ్యుడి నుంచి జిల్లాస్థాయి వరకు పదవులను ఆశిస్తోంది. దీంతో ఆయా రాజకీయ పార్టీల్లో వేడి మొదలైంది. ప్రధానంగా ఇటు పార్టీలకు అంకితమై పనిచేస్తున్న కార్యకర్తలు, కిందిస్థాయి నాయకులు ఒకవైపు.. ఆర్థిక వనరులు, సామాజిక సమీకరణలు, బంధుత్వాలను ఆసరా చేసుకొని పదవుల కోసం వేచిచూస్తున్న వ్యక్తులు మరోవైపు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దీంతో ఆయా పార్టీల్లో పదవుల కోసం పోటీ పెరిగింది. ప్రధానంగా అధికార కూటమికి సారథ్యం వహిస్తున్న టీడీపీలో అది తారస్థాయికి చేరింది. అవకాశం దక్కకపోతే అమీతుమీకి కిందిస్థాయిలో ఆయా పార్టీల్లోని క్యాడర్ సిద్ధమవుతోంది. దీంతో స్థానిక ఎన్నికల సమరం నాయకులు, కార్యకర్తల మధ్య అగాధాన్ని సృష్టించే పరిస్థితి కనిపిస్తోంది.

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా.. సుప్రీంకోర్టులో గెలుస్తాం:



- ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చలు జరిపిన టీడీపీ నేతలు
- బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని రామ్మోహన్ నాయుడు ప్రశ్న
- బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మండిపాటు

2లో

## జగన్ ఒక బీసీ ద్రోహి.. ఎన్నికలంటే భయపడుతున్నారు:



## బార్ల యజమానులకు నష్టం లేదు.. వినియోగదారులపై స్వల్ప భారం:

- ప్రివిలేజ్ ఫీజుతో బార్ల యజమానులకు నష్టం లేదన్న మంత్రి జూపల్లి
- వినియోగదారులపై పడేది స్వల్ప భారమేనని స్పష్టీకరణ
- బీఆర్ఎస్ హయాంలో మద్యం ఆదాయం 260 శాతం పెరిగిందని వెల్లడి

2లో



రాష్ట్రంలో కొత్తగా ప్రతిపాదించిన ప్రివిలేజ్ ఫీజు వల్ల బార్ల యజమానులకు ఎలాంటి నష్టం జరగదని, వినియోగదారులపై మాత్రమే స్వల్ప భారం పడుతుందని తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ప్రివిలేజ్ ఫీజును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బార్స్ అండ్ రెస్టారెంట్స్

## శ్రీలంకలో ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్.. 8 మంది భారతీయుల అరెస్ట్

శ్రీలంక రాజధాని కొలంబోలో అక్రమంగా ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపై ఎనిమిది మంది భారతీయ పౌరులను శ్రీలంక పోలీసులు అరెస్ట్ చేశారు. కొలంబో శివారు ప్రాంతమైన తలవతుగోడలోని ఒక నివాసంలో ఈ గ్యాంబ్లింగ్ నెట్ వర్క్‌ను నడుపుతున్నట్లు అధికారులు గుర్తించారు.

- శ్రీలంకలో ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ ముఠా గుట్టురట్టు
- కొలంబోలో 8 మంది భారతీయ పౌరుల అరెస్ట్
- 6 కంప్యూటర్లు, 39 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- నిందితులంతా 22 నుంచి 51 ఏళ్ల మధ్య వయసు వారే



# పదవుల కోసం ఫైట్

రాష్ట్రంలో స్థానిక సంస్థల సమరానికి రంగం సిద్ధమైంది. గ్రామ పంచాయతీలోని వార్డు నుంచి జిల్లాస్థాయి వరకు వేలాది పదవులకు ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 925 పంచాయతీలకు సర్పంచ్‌లు, 9,193 వార్డులకు సభ్యులు ఎన్నిక కావాల్సి ఉంది. రెండు జిల్లాల్లో 48 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరిగి వారు రెండు జడ్పీలకు చైర్మన్‌లను ఎన్నుకోవాల్సి ఉంది. ఆ మేరకు పదవులు లభించనున్నాయి. రెండు జిల్లాల్లో కలిపి 648 ఎంపీటీసీ సభ్యులు ఎన్నిక కావాల్సి ఉంది. వారి ద్వారా 48 మంది ఎంపీపీలు ఎన్నుకోబడతారు. వీటికి తోడు మండల, జిల్లా పరిషత్‌లలో కోఆప్షన్ సభ్యుల నియామకాలు కూడా జరుగుతాయి. ఆ రకంగా కొన్ని వేల పదవులు ఎన్నికల ద్వారా నాయకులకు లభించబోతున్నాయి. దీంతో ఆయా పార్టీల్లోని కార్యకర్తలు, ప్రత్యేకించి కిందిస్థాయిలో నాయకత్వంలో ఉన్న నేతలు ఆ పదవులపై దృష్టి సారించారు. పోటీకి సై అంటున్నారు.

**కూటమి పార్టీల్లో భారీ పోటీ** 'స్థానిక' పదవుల కోసం అధికార కూటమి పార్టీల్లో అధికంగా పోటీ నెలకొంది. అది టీడీపీలో ఎక్కువగా ఉంది. స్థానిక సంస్థల పదవులైతే ఇప్పుడు పోతే మళ్లీ సార్వత్రిక ఎన్నికల అనంతరమే వస్తాయి. అప్పుడు అధికారంలో ఏ పార్టీ ఉంటుందో ఏమో అన్న ఉద్దేశంతో టీడీపీలో ఈ పదవులను ఆశిస్తున్న వారంతా తాడోపేడో అంటూ పావులు కదుపుతున్నారు. కొందరు ఇప్పటికే తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు, వారికి పరిచయం ఉన్న నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేయడం ప్రారంభించారు. వారిపై ఒత్తిడి కూడా పెంచారు. 'నా చేతిలో చాలా ఓట్లు ఉన్నాయి. ఆ ఊరిపై నాదే పెత్తనం. మండలాన్ని శాసించగలను' అంటూ తమ సత్తాను చెప్పుకుంటూనే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఒకవైపు టీడీపీ అధిష్ఠానం పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు దక్కుతాయంటూ ప్రకటనలు చేస్తున్నప్పటికీ కిందిస్థాయిలో చోటుచేసుకుంటున్న పరిణామాలతో ఆ పార్టీ క్షేత్రస్థాయి నాయకుల్లో అనుమానాలు పెరిగిపోతున్నాయి.

**డబ్బు.. కులమే ప్రమాణికం?** కార్పొరేషన్ మేయర్, మునిసిపల్ చైర్మన్ పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరగబోతున్నాయి. జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వారి పరిధిలోని ఓటర్ల చేత ఎన్నుకోబడాలి. ఎంపీటీసీల ద్వారా ఎంపీపీ, జడ్పీటీసీల ద్వారా జడ్పీ చైర్మన్ మాత్రమే ఎన్నికవుతారు. దీంతో ప్రత్యక్ష ఓటింగ్‌లో ఓటర్ల మద్దతుతో వెళ్లాలంటే ఆర్థికపరమైన అవసరాలు ఎక్కువ ఉంటాయన్న వాదనను కూడా నాయకులు తెరమీదకు తెచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయంలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులుగా ఉన్న నాయకులే కీలకపాత్ర పోషించాలని పార్టీలు స్పష్టం చేశాయి. 94 శాతం కన్నాపైన విజయం సాధించాలని టీడీపీ.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులను ఆదేశించింది. ఏకగ్రీవాలు జరిగితే మీకు టికెట్ ఉండదంటూ వైసీపీ అధినేత జగన్ తన పార్టీ నాయకులను హెచ్చరించారు.

**ఆర్థిక వనరులు, కుల సమీకరణాలకు ప్రాధాన్యం**

నాయకులంతా అభ్యర్థుల ఎంపికలో ఆర్థిక వనరులు, కుల సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఓటర్ల మద్దతు ఉండి పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ఘనత ఉన్నప్పటికీ ఆర్థికస్థోమత లేకుంటే టికెట్ లేదన్నట్లుగా నాయకులు మాట్లాడటం ప్రారంభించారు. మీ కులం ఓట్లు తక్కువ, అది కూడా మీకు మైనస్ అంటూ చెప్తున్నారు. పార్టీ కన్నా డబ్బు, కుల సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తూ నేతలు మట్లాడటం ప్రారంభించగానే ఆయా పార్టీల్లోని కిందిస్థాయి క్యాడర్, నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఎదురు దాడికి దిగుతున్నారు. దీనికి తోడు కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు తమ బంధువులకు, మిత్రులకు 'స్థానిక' పదవులను కట్టబెట్టే ప్రయత్నాలను ప్రారంభించారు. ఆర్థికబలం ఉందన్న పేరుతో పార్టీతో ఏమాత్రం సంబంధం లేనివారిని రంగంలోకి తెచ్చే ప్రయత్నాలను ప్రారంభించారు. ఇవి ఆయా పార్టీల్లోని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలను మరింత దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. అధికారం ఉన్నప్పుడు కూడా మాకు న్యాయం చేయలేరా? ఆ మాత్రం డబ్బులు సమీకరించుకొని పార్టీ కోసం కష్టపడిన వారిని గెలిపించుకోలేరా? అంటూ ప్రశ్నించడం ప్రారంభించారు. కొందరు తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు.

**వైసీపీ క్యాడర్‌కు మింగుడు పడని నేతల తీరు** వైసీపీ నాయకులైతే.. 'మీరంతా పోటీ చేయాల్సిందే. ఇది జగన్ ఆజ్ఞ. మేము మాత్రం డబ్బు పెట్టలేము. మున్ముందు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు మీకు న్యాయం జరగాలంటే పోటీ చేయండి' అంటూ ఒత్తిడి చేయడం ప్రారంభించారు. పార్టీ అధికారంలోకి వస్తే పదవి గ్యారెంటీ అన్న హామీ ఇస్తే గెలిచినా, ఓడినా పోటీకి సిద్ధమంటూ పార్టీయేతర వ్యక్తులు కొందరు వైసీపీ నాయకుల వద్ద చర్చలు ప్రారంభించారు. ఇది ఆ పార్టీలోని సీనియర్ కార్యకర్తలకు మింగుడు పడని అంశంగా మారింది. దీంతో వైసీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, ఆ పార్టీ ద్వితీయశ్రేణి, కిందిస్థాయిలో నాయకుల మధ్య నెలకొన్న ఉత్కంఠ ఏమలుపు తిరుగుతుందో చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా.. సుప్రీంకోర్టులో గెలుస్తాం:

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు సుప్రీంకోర్టులోనూ పూర్తి అవకాశం ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ లక్ష్యంతోనే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని తెలిపారు. ఢిల్లీలో ఈరోజు న్యాయనిపుణులతో అచ్చెన్నాయుడు, అనగాని సత్య ప్రసాద్, పార్థసారథి, రామ్మోహన్ నాయుడు చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని ప్రశ్నించారు. వారికి రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 34 శాతం కోటాను పునరుద్ధరిస్తే బీసీలకు సుమారు 16,800 పదవులు దక్కుతాయని... ఇది రాజకీయ అంశం కాదని, సామాజిక న్యాయానికి సంబంధించిన విషయమని స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్రాలు బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే మార్గాలను అన్వేషిస్తున్నాయని, ప్రభుత్వం కూడా సమస్యను జటిలం చేయకుండా పరిష్కారం కోసం చూస్తోందని వివరించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం చట్టాన్ని సవరించకుండానే రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించిందని నిలదీశారు. దీనివల్ల వేలాది మంది బీసీ నేతలు పదవులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 1987లో టీడీపీనే బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిందని, ఆ తర్వాత చంద్రబాబు హయాంలో దాన్ని 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు.

## బార్ల యజమానులకు నష్టం లేదు.. వినియోగదారులపై స్వల్ప భారం

అసోసియేషన్ చేపట్టిన నిరసనలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మద్యం ధరలు పెంచడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందే తప్ప, వినియోగం పెద్దగా తగ్గదని గత అనుభవాలు చెబుతున్నాయన్నారు. హైదరాబాద్ నగరం అప్‌గ్రేడ్ అయినందున, ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధంగానే ఇక్కడా బార్ లైసెన్సులను జారీ చేశామని తెలిపారు. ఈ కొత్త రుసుము బార్ యాజమాన్యాలకు నష్టం కలిగించేది కాదని ఆయన పునరుద్ఘాటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయం రూ. 10,000 కోట్ల నుంచి రూ. 36,000 కోట్లకు, అంటే దాదాపు 260 శాతం పెరిగిందని జూపల్లి గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం ఆదాయం ప్రస్తుతం రూ. 40,000 కోట్లుగా ఉందని వివరించారు. ప్రభుత్వం చట్ట ప్రకారమే ముందుకు వెళుతోందని, మద్యం ఉత్పత్తికి నీటి కొరత ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు.

## శ్రీలంకలో ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్..

తలంగమ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఈ అరెస్టులు జరిగాయి. కడువెల మేజిస్ట్రేట్ కోర్టు నుంచి సెర్చ్ వారెంట్ పొందిన అనంతరం, సైబర్ క్రైమ్స్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ సహకారంతో పోలీసులు ఆ నివాసంపై దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారంతా 22 నుంచి 51 ఏళ్ల మధ్య వయసున్న భారతీయ పౌరులేనని పోలీసులు ధృవీకరించారు. దాడి సందర్భంగా ఆ గృహం నుంచి ఆరు కంప్యూటర్లు, 39 మొబైల్ ఫోన్లు, పెద్ద సంఖ్యలో కంప్యూటర్ యాక్సెసరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహణ కోసమే వీటిని వినియోగిస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. విదేశీయులు పాల్పడుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై శ్రీలంక అధికారులు ఇటీవల కఠిన చర్యలు చేపడుతున్నారు. ఈ అరెస్టులు కూడా అందులో భాగమేనని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఈ ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ నెట్‌వర్క్ ఎంత విస్తరించింది, దీని వెనుక ఇంకా ఎవరి హస్తమైనా ఉందా అనే కోణంలో లోతైన విచారణ జరుపుతున్నారు.

## ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష... కేసీఆర్ కుటుంబానికి నోటీసులు!

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల భూముల సర్వే నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో రెవెన్యూ రికార్డుల ప్రకారం 388 ఎకరాలు ఉండగా, క్షేత్రస్థాయి సర్వేలో కేవలం 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీంతో గల్లంతైన 45 ఎకరాల భూమి ఎక్కడుందో వెంటనే గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ భూమిని గుర్తించేందుకు ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాలకు సర్వే నోటిఫికేషన్లు జారీ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, సంబంధిత రెవెన్యూ రికార్డులను సమర్పించాలంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి నోటీసులు ఇవ్వాలని స్పష్టం చేశారు. సర్వే నంబర్ 325లోని భూమిని అమరవీరుల కుటుంబాల కోసం కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్కడ 'అమరవీరుల కాలనీ' నిర్మించి, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. ఈ నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగిస్తూ, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని



ప్రభుత్వ, అసైన్డ్ భూములపై సమగ్ర విచారణ జరపాలని గతంలో అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ ఆదేశాల మేరకే రెవెన్యూ అధికారులు ఇటీవలి వారాల్లో ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

## జగన్ ఒక బీసీ ద్రోహి.. ఎన్నికలంటే భయపడుతున్నారు

**ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలను వైసీపీ నేతలు అడ్డుకుంటున్నారన్న వెంకన్న**

**నవంబర్‌లోగా ఎన్నికలు జరగకపోతే రాష్ట్రానికి కేంద్ర నిధులు ఆగిపోతాయని వెల్లడి**

**బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడి**

వైసీపీ అధ్యక్షుడు జగన్ బీసీల ద్రోహి అని, ఓటమి భయంతో స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్దా వెంకన్న తీవ్రంగా విమర్శించారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఐదేళ్ల పాలనలో బీసీలకు న్యాయం చేస్తానని చెప్పి జగన్ మోసం చేశారని వెంకన్న ఆరోపించారు. ఓటమి భయంతో వైసీపీ అభ్యర్థులను నిలబెట్టే పరిస్థితిలో లేదని, అందుకే పదేపదే కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. నవంబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే రాష్ట్రానికి రావాల్సిన వందల కోట్ల రూపాయల కేంద్ర నిధులు ఆగిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. వైసీపీ తన ఎన్నికల గుర్తు ఫ్యాన్‌కు బదులుగా గొడ్డలి పెట్టుకోవాలని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం పేదలకు ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్ సౌకర్యాలు అందిస్తోందని తెలిపారు. బీసీల సమస్యల్లో జోక్యం చేసుకోవద్దని జగన్‌ను హెచ్చరించిన వెంకన్న, రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు జరిగిన అన్యాయాన్ని ఎండగడతామని అన్నారు. పోలీసు యంత్రాంగం బాగా పని చేస్తోంది కాబట్టే వైసీపీ నేతలు రోడ్లపైకి వచ్చి రంకెలు వేస్తున్నారని అన్నారు. పోలీసులు సరిగా పని చేయకపోతే... వైసీపీ వాళ్లు రోడ్లపైకి వచ్చే సాహసం కూడా చేసేవారు కాదని చెప్పారు. పోలీసులను విమర్శించే అర్హత వైసీపీ నేతలకు లేదని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీంకోర్టు తీర్పును ఉటంకిస్తూ ఏపీ హైకోర్టు ఇటీవల పక్కనపెట్టిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## కాంగ్రెస్ సహా 'ఇండియా' కూటమి నిరసనపై స్పందించిన ఎన్నికల సంఘం

**ఈసీ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు ఇండియా కూటమి నేతల యత్నం**

**రాహుల్ గాంధీ సహా పలువురు ఎంపీలను అడ్డుకున్న పోలీసులు**

**భేటీకి తమను ఎవరూ సంప్రదించలేదని స్పష్టం చేసిన ఎన్నికల సంఘం**

దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి నేతలు చేపట్టిన నిరసన ప్రదర్శనను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అయితే, తమతో సమావేశం కోసం ఏ రాజకీయ పార్టీ నుంచి కూడా ముందస్తు అభ్యర్థన రాలేదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. పార్లమెంట్ స్ట్రీట్ నుంచి ఈసీ కార్యాలయం వైపు 'ఇండియా' కూటమి నేతలు నిరసన ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ఎంపీలు పాల్గొన్నారు. వారిని ఆకాశవాణి భవన్, నీతి ఆయోగ్ సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ పోలీసు బారికేడ్లను దాటుకుని ఆల్ ఇండియా రేడియో ప్రాంగణంలోకి వెళ్లి, అక్కడే సుమారు కొన్ని గంటల పాటు గడిపారు. ఈ పరిణామాలపై ఎన్నికల సంఘం అధికారులు స్పందించారు. మంగళవారం తమతో భేటీ కోసం ఏ రాజకీయ పార్టీ కూడా ముందుగా అపాయింట్‌మెంట్ కోరలేదని వారు తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలోని బృందం వినతిపత్రం సమర్పించేందుకు వస్తున్నట్లు సాయంత్రం నాలుగు గంటల సమయంలో సమాచారం అందిందని, అయితే నిబంధనల ప్రకారం అధికారికంగా ఎలాంటి ముందస్తు అభ్యర్థన అందలేదని ఈసీ వర్గాలు వెల్లడించాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో అవకతవకలు జరిగాయని, ఎన్నికల సంఘంలో అంతర్గత విభేదాలు ఉన్నాయని ఆరోపిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఈ నిరసన చేపట్టాయి. ర్యాలీని అడ్డుకున్న పోలీసులు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్ సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్నారు.



## 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం

చదువుకునే విద్యార్థినులు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, రోజువారీ ఉపాధి కోసం ప్రయాణించే వారికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శక్తినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించి, తమ అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించే భరోసాను ఈ పథకం అందిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా మహిళలు రూ. 3,550 కోట్ల మేర ఆదా చేసుకున్నారని, ఇలా ఆదా అయిన ప్రతి రూపాయి వారి పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధ్యం చేసినందుకు రాష్ట్రంలోని మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, పథకం విజయవంతం కావడంలో అహర్నిశలు కృషి చేసిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 2024 ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీ శక్తి పథకం ముఖ్యమైనది. ఈ పథకాన్ని 2025 ఆగస్టు 15 నుంచి అమల్లోకి తెచ్చారు.

## విజయ్‌కి భయపడుతున్నారా? రాహుల్ గాంధీని నిలదీసిన డీఎంకే

ఇటీవల తమిళనాడులో జరిగిన ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ, డీఎంకేతో పొత్తును తెంచుకోవడం తెలిసిందే. ఈ పరిణామంతో తీవ్ర అసంతృప్తికి లోనైన డీఎంకే, ప్రతిపక్షాల 'ఇండియా' కూటమి నుంచి కూడా వైదొలగింది. సీఈసీకి వ్యతిరేకంగా సాగే పోరాటానికి తమ మద్దతు ఉంటుందని చెబుతూనే, తాజాగా రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకోవడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

## బీసీ రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టులో న్యాయపోరాటం..

రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల ఏపీ హైకోర్టు 34 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేసిన నేపథ్యంలో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. ఏపీ హైకోర్టు తీర్పులో స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కలిపి రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని పేర్కొంది. 34 శాతం బీసీ రిజర్వేషన్లకు అవసరమైన తగిన ఎంపిరికల్ డేటా లేదని కూడా కోర్టు అభిప్రాయపడింది. అయితే, 50 శాతానికి మించిన రిజర్వేషన్లకు అవసరమైన డేటాను సమకూర్చి న్యాయపరంగా ముందుకు వెళ్లే అవకాశం ప్రభుత్వానికి ఉందని తీర్పు స్పష్టం చేసింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలైతే సుమారు 16,800 రాజకీయ పదవుల్లో బీసీలకు ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంటుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మేయర్లుగా బీసీలు రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి భవిష్యత్తులో అసెంబ్లీ, పార్లమెంట్ వంటి చట్టసభల్లోకి ఎదిగేందుకు ఇది దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

**న్యాయ నిపుణులతో మంత్రుల భేటీ** బీసీ రిజర్వేషన్ల అంశంపై తదుపరి న్యాయపోరాట వ్యూహంపై చర్చించేందుకు మంత్రుల బృందం ఢిల్లీకి వచ్చినట్లు వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో సమావేశమై వివిధ తీర్పులు, కమిషన్ నివేదికలు, న్యాయపరమైన అంశాలపై చర్చించినట్లు చెప్పారు. సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, దేవదత్ కామత్‌తోనూ న్యాయపోరాటానికి సంబంధించిన అంశాలను చర్చించినట్లు వెల్లడించారు.

**సామాజిక న్యాయమే లక్ష్యం** బీసీలకు రాజకీయ, సామాజిక ప్రాతినిధ్యం కల్పించడం, బలహీన వర్గాలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని న్యాయపరంగా సమర్థించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**నేపథ్యం ఇదీ..** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్టు 2026లో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన ఏపీ హైకోర్టు అక్టోబర్ 1న సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేసింది.

## శ్రీశైలం దేవీ శరన్నవరాత్రులకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు ఆహ్వానం

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో జరగనున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలకు హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లకు దేవస్థానం ఆహ్వానం పలికింది. ఈ మేరకు దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు ఇవాళ ఉండవల్లిలో వారిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల అక్టోబర్ 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఉత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబికా దేవి అమ్మవారు తొమ్మిది రోజుల పాటు నవదుర్గ అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తారు. అంతేకాకుండా, ప్రతిరోజూ నవావరణ పూజలు, చండీయాగం, రుద్రయాగం, కుంకుమార్చనలు, చతుర్వేద పారాయణలు, సువాసిని-కుమారీ పూజలు వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతిరోజూ రాత్రి వేళల్లో స్వామి అమ్మవార్లకు వివిధ వాహనాలపై గ్రామోత్సవం కన్నుల పండువగా జరుపుతారు. గ్రామోత్సవంలో భాగంగా భృంగి, మయూర, రావణ, హంస, శేష, గజ, అశ్వ వాహనాలపై స్వామి అమ్మవార్లను ఊరేగిస్తారు. ఉత్సవాల చివరి రోజైన అక్టోబర్ 20న విజయదశమి సందర్భంగా పూర్ణాహుతి, ఆయుధ పూజ, శమీ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సమీపంలోని పుష్కరిణిలో తెప్పోత్సవంతో ఉత్సవాలు ఘనంగా ముగుస్తాయి.

## మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవ చేసేందుకు తమ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. వారి రాకతో తమ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా, వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కవిత పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణంలో కాంక్రీట్ వాడటాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మిస్తేనే ఆలయం వందల ఏళ్లపాటు నిలుస్తుందని, చారిత్రక వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించిన గోవులు సరైన మేత, నీరు లేక మరణిస్తున్నాయని, వాటికి కనీసం హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా జరపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "అడవిని వదిలేసి వచ్చిన మాజీ మావోయిస్టులు ప్రజా జీవితంలోకి రండి.. మా పార్టీ మీకు మంచి ప్లాట్‌ఫామ్" అని కవిత పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానంగా సిరిసిల్ల-వేములవాడ ప్రాంతంలో సాగునీటి పనులు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిశా నిర్దేశం కోల్పోయిందని, అందుకే ప్రజలు తమలాంటి కొత్త పార్టీల వైపు చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు, ఆమె శ్రీభీమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## టీడీపీ అంతర్గత వివాదాలపై పల్లా శ్రీనివాసరావు దృష్టి.. నేతలకు కీలక సూచనలు

తెలుగుదేశం పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల పరిష్కారంపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టి సారించారు. తిరువూరు నియోజకవర్గంతో పాటు దెందులూరు ఎమ్మెల్యేకు సంబంధించిన వివాదాలపై ఆయన లోతుగా విచారణ చేపట్టారు. ఈ క్రమంలో సంబంధిత నేతలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించి, వారి నుంచి వివరణ కోరారు. ముందుగా, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ బాలకోటయ్య మధ్య తలెత్తిన విభేదాలపై పల్లా శ్రీనివాసరావు ఆరా తీశారు. ఇరువురితో విడివిడిగా సమావేశమై, వారి మధ్య ఉన్న పరస్పర ఆరోపణలు, పార్టీకి అందిన ఫిర్యాదులపై సమగ్రంగా చర్చించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని, అనవసర వివాదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని వారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పై వచ్చిన టోల్‌ప్లాజా ఘటన ఆరోపణలపైనా పల్లా శ్రీనివాసరావు విచారణ జరిపారు. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను చింతమనేని ప్రభాకర్‌ని అడిగి తెలుసుకున్నారు. టోల్‌ప్లాజా సిబ్బంది, లారీ డ్రైవర్లు అందించిన సమాచారం మేరకు ఈ వివాదంతో చింతమనేనికి ఎటువంటి సంబంధం లేదని ప్రాథమికంగా నిర్ధారణ

# కోర్టు వివాదంలో ఉన్న ప్రవేటు స్థలంలో... రోడ్డు నిర్మాణం చేసిన అధికారులు.

**మున్సిపల్ రికార్డుల్లో రోడ్డు వేసినట్టు లేదు.**

**అధికారులు తలుచుకుంటే సాధ్యమే.**

**ఆర్టీఐ అడిగితే డోర్ నెంబర్ సాకు చూపిస్తున్న అధికారులు.**

**ఎవరి స్వలాభం కోసం అధికారులు రోడ్డు వేశారు.**

**నంద్యాల మున్సిపాలిటీలో అధికారులు చెప్పిందే వేదం.**

**కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న అధికారులు.**





**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 6 ( నంది పత్రిక )** నంద్యాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న అధికారులు పైసలు ఇస్తే కోర్టు వివాదంలో ఉన్న ప్రవేటు స్థలాల్లో సైతం రోడ్లు వేస్తారు.మున్సిపాలిటీకి ప్రతి ఏటా పన్నులు చెల్లించే ప్రాంతాల్లో రోడ్డు వేయండి మహా ప్రభో అని గొంతెత్తి మొత్తుకున్నా అధికారులు కరుణించిన పాపాన పోలేదు.టీడీపీ,వైసిపి కి చెందిన వారి మధ్య జరిగిన చిన్న సంఘటన వైసిపి మద్దతుదారుడికి మున్సిపల్ అధికారులు వంత పడటంతో ఆ నాయకుడు చెప్పిన విధంగానే అధికారులు కోర్టు వివాదంలో ఉన్న రోడ్డు ను వేశారు.మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఈ అంశం తెరపైకి రావడంతో నంద్యాలలో హాట్ టాపిక్ గా మారింది.టీడీపీ నాయకులు ఈ సంఘటన వెలుగులోకి రావడంతో సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది.రోడ్డు వేయడానికి ప్రధాన కారకులు ఎవరో కూపీ లాగుతున్నారు.వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణం సాయిబాబా నగర్ లో కోర్టు పరిధిలో ఒక ప్రవేటు స్థలం ఉందని సమాచారం.ఓట్ల కోసం ఓ నాయకుడు ఇక్కడ రోడ్డు వేయిస్తే తనకు లాభమని భావించినట్టు తెలుస్తోంది.ఈ సంఘటన జరిగి చాలారోజులైనా ఎన్నికల నేపథ్యంలో న్యాయం జరుగుతుందని బాధితుడు మీడియా ముందుకు వచ్చి న్యాయం చేయాలని కోరారు.గతంలో ఈ ప్రాంతంలో ఆ స్థల యజమాని లేని సమయంలో అధికారులు,ఆ నేత,కాంట్రాక్టర్లు ఒక్కటయ్యి సి.సి.రోడ్డు నిర్మించారు.విషయం తెలుసుకున్న స్థలం యజమాని ఆవేదనతో మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయింది.పై,పెచ్చు ఆయన ఇంటిపై గొడవ చేయడానికి కొందరిని పురమాయించారు బాధితుడు పేర్కొంటున్నారు.సామాన్యునికి న్యాయం జరగడం లేదని రాజకీయాల్లో ఉంటేనే న్యాయం జరుగుతుందని భావించిన స్థలం యజమాని టీడీపీ కండువా వేసుకున్నట్టు తెలుస్తోంది.ఎన్నికలు ఉండడంతో ఈ విషయం రాజకీయ సంచలనంగా మారింది.ప్రధానంగా ఎక్కడైనా రోడ్డు నిర్మాణం చేపట్టాలనే మున్సిపల్ రికార్డుల్లో ఉండాలి.కౌన్సిల్ ఆమోదంతో పాటు,నిధులు మంజూరు తప్పనిసరి.ఇవన్నీ మాకెందుకు మాకు కావాల్సింది మాకు వచ్చింది అనుకున్నారో ఏమో అధికారులు ఏమి ఆలోచించకుండా సాయిబాబా నగర్ లో ప్రవేటు వ్యక్తి స్థలం కోర్ట్ వివాదం ఉందని తెలిసినా లైట్ గా తీసుకున్నారో ఏమో వెంటనే సి.సి.రోడ్డు నిర్మాణం చేపట్టారు.వాస్తవానికి కోర్ట్ పరిధిలో ఉన్న భూమిలో ప్రవేశించడమే నేరం అయితే సి.సి.రోడ్డు ఎలా వేసారు అనేది మిస్టరీగా మారింది.న్యాయం జరగకపోవడంతో బాధితుడు సమాచార హక్కు చట్టం ద్వారా రోడ్డు నిర్మాణం కు సంబంధించిన అనుమతి పత్రాలు,ఎస్టిమేషన్ కపిలి ఇవ్వాలని కోరడంతో అధికారులు కొత్త నాటకానికి తెరలేపారు.బాధితుడు సమర్పించిన దరఖాస్తులో డోరు నెంబర్ సరిపోవడం లేదని,సాంకేతిక కారణాలు చూపెడుతూ సరైన సమాచారం ఇస్తే వాస్తవం బయట పడుతుందని బాధితుడికి సరైన సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు.ప్రవేటు వ్యక్తులు ( ఓ రాజకీయ నేత ) వత్తిడిలకు తలొగ్గి న్యాయస్థానాన్ని ధిక్కరించి ప్రవేటు స్థలంలో రోడ్డు నిర్మాణం చేపడ్డదాం ప్రస్తుతం ఈ సంఘటన ఎంతవరకు పోతుందో అని రాజకీయ మేధావులు పేర్కొంటున్నారు.నంద్యాల మున్సిపాలిటీలో రోజు ఓ సమస్య వస్తున్నా అధికారులు లైట్ గా తీసుకోవడం మామూలైపోయింది.ప్రశ్నించే చైర్మెన్,కౌన్సిల్ సభ్యులు వస్తె కానీ అధికారుల తీరులో మార్పు రాదు.అధికారులు న్యాయం చేయకపోతే ఎవరి కోసమో అధికారులు వంత పడుతున్నారో ఆ వ్యక్తి కి సంబంధించిన అనువాదాలు మీడియా ముందుకు వచ్చి బహిర్గతం చేస్తానని పేర్కొన్నారు.బాధితుడికి న్యాయం జరుగుతుందా,ఆ నేత అక్రమాలు బయట పెడితే మద్దతు ఇచ్చిన కొందరు అధికారులకు సస్పెండ్ అయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు.ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఇదొక అస్రంగా గా వాడుకునే అవకాశం కనిపిస్తుంది.





## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

### నెట్టేకల్ గ్రామంలో 8లక్షలుతో సిసి రోడ్లుకి భూమి పూజ



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కూతమి ప్రభుత్వంతోనే సాధ్యమని నెట్టకల్ గ్రామ టీడీపీ నాయకులు అన్నారు మంగళవారం ఆదోని నియోజకవర్గం లోని మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆదేశాల మేరకు నేట్టకల్ గ్రామంలో 8, లక్షలు రూపాయలతో సిసి రోడ్లకు భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో నెట్టేకల్ టిడిపి సీనియర్ నాయకుడు వీరన్న, టిడిపి ఇన్చార్జ్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ వీరారెడ్డి, శ్రీనివాసులు, వాల్మీకి దేవేంద్ర, జీవరత్నం, వీరేష్ తదితరులు పాల్గొన్నారు



## వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు అండగా వరుణ యాగం

### రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ యాగం నిర్వహించిన ఎం.ఏం.డి. ఫిరోజ్



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 6 ( నంది పత్రిక )** రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర మంత్రి ఫరూక్ సూచనలతో ఈరోజు నంద్యాల పట్టణంలోని శ్రీ ఆంజనేయ కోదండరామ స్వామి దేవస్థానంలో నిర్వహించిన వరుణ యాగం, వరుణ జపం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు, వరుణ జపం, వరుణ హోమ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు సాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, రైతులకు సాగునీటి ఇబ్బందులు రాకుండా, రాష్ట్ర ప్రజలకు త్రాగునీటి కొరత లేకుండా ప్రతి ప్రాంతంలో నీరు సమృద్ధిగా లభించాలని ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించినట్లు చీవీణ ఫిరోజ్ తెలిపారు.ప్రకృతి అనుకూలించి రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసి రైతుల పంట పొలాలు పచ్చగా మారాలని, వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని, ప్రజల జీవనం సుభిక్షంగా సాగాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, రైతుల శ్రేయస్సు, రాష్ట్ర సుభిక్షం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తోడుగా ఆధ్యాత్మికంగా కూడా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మెన్ డా అనిల్ కుమార్ ఆలయ ఈఓ వేణు నాథ్ రెడ్డి, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్ కుమార్, పద్మావతి,ఈశ్వర్ స్వామి, జనార్ధన్ శెట్టి, ప్రసాద్ రెడ్డి, సుధాకర్. గాణచారి,కూటమి నాయకులు, ఆలయ ధర్మ కర్తలు , వేద పండితులు, భక్తులు పాల్గొని స్వామివారిని ప్రార్థించారు.



# పైసా లేవో ... హమారా జమీన్ చోడో ...

## ప్రజా ఆస్తుల పరిరక్షణకై నంద్యాలలో భారీ "ప్రజా భిక్షాటన" కార్యక్రమం

## ప్రజలు, రైతులు, విద్యార్థులు, యువత, కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు

## అఖిలపక్ష ఐక్యవేదిక

**నంద్యాల అక్టోబర్ 6 ( కంభం సతీష్ కుమార్ శెట్టి )** ప్రభుత్వ అనాలోచిత, ప్రజావ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ నంద్యాల అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 9 శుక్రవారంనాడు నంద్యాల గాంధీ చౌక్ వద్ద ఉదయం 9.30 గంటలకు వినూత్న రీతిలో "ప్రజా భిక్షాటన" కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ప్రకటించారు. అర్.ఏ.అర్.ఎస్. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కలెక్టరేట్ తరలింపు, నూనెపల్లె మార్కెట్ యార్డు భూమిలో తెలుగుదేశం పార్టీకి కేటాయించిన రెండు ఎకరాల భూ కేటాయింపు రద్దు అంశాలపై మంగళవారం నంద్యాల పట్టణంలోని రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో ఐక్యవేదిక నాయకులు సమావేశం అయి భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రకటించారు.

**ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ..** రైతాంగ అభివృద్ధికి దోహదపడే మార్కెట్ యార్డు లో రాజకీయ పార్టీకి భూ కేటాయింపు రద్దు చేయాలనీ, అర్.ఏ.అర్.ఎస్. లో వున్న తాత్కాలిక కలెక్టరేట్ ను తరలించాలని కోరుతూ అఖిలపక్ష ఐక్యవేదిక గత రెండు నెలల నుంచి అనేక రూపాలుగా ఉద్యమించినప్పటికీ ప్రభుత్వం నుంచి ఏ స్పందనా రాకపోవడం విచారకరమని అన్నారు. ఈ నేపథ్యంలో పాలకుల కళ్ళు తెరిపించడానికి, పై ప్రజా ఆస్తులను పరిరక్షించడానికి ప్రజా భిక్షాటన కార్యక్రమం చేపడుతున్నామని ప్రకటించారు.నూనెపల్లి మార్కెట్ యార్డుకు చెందిన రెండు ఎకరాల భూమిని సంవత్సరానికి ఎకరాకు వేయు రూపాయలకు తెలుగుదేశం పార్టీకి 33 సంవత్సరాల సుదీర్ఘ కాలానికి కేటాయించడం ద్వారా ప్రభుత్వానికి లభించేది కేవలం ₹6,000 మాత్రమేనని అఖిలపక్ష నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విలువైన ప్రభుత్వ భూములను అడ్డగోలుగా కట్టబెట్టడాన్ని నిరసిస్తూ, ఆ కేటాయించిన ₹6,000 మొత్తంతో పాటు, నంద్యాల వ్యవసాయ పరిశోధనా కేంద్రం నుండి తాత్కాలిక కలెక్టరేట్‌ను తరలించేందుకు అవసరమైన నిధులను ప్రతీకాత్మకంగా ప్రజల నుంచి భిక్షాటన ద్వారా విరాళాలుగా సేకరించి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజా ఆస్తులను రాజకీయ పార్టీ లకు కట్టబెట్టే ధోరణిని సహించేది లేదనీ, ఇది అధికార పార్టీ అధికారిక భూ కబ్జా అనేనని దుయ్యబట్టారు. నూనెపల్లె మార్కెట్ యార్డు, వ్యవసాయ పరిశోధన స్థానం పరిరక్షణ అనేది వ్యవసాయంగా అభివృద్ధికి అత్యంత కీలకమనీ,



వ్యవసాయం కుంటుపడితే ప్రజల ఆహార భద్రతకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది కాబట్టి ప్రజల ఆహార భద్రత కోసం వ్యవసాయ రంగ అభివృద్ధికి కీలకమైన మార్కెట్ యార్డ్ ను, నంద్యాల వ్యవసాయ పరిశోధనలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని నాయకులు స్పష్టం చేసారు. నంద్యాల ప్రజల ఆకాంక్షలను, ప్రజా సంకల్పాన్ని చాటిచెప్పేందుకు ఈ భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అని స్పష్టం చేశారు. ఈ ప్రజాపోరాటంలో నంద్యాల పట్టణ ప్రజలు, రైతులు, విద్యార్థులు, యువకులు, కార్మికులు మరియు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి, ఎస్.డి.పి. ఐ నాయకులు ఏజెస్ హుస్సేన్, పి.డి.ఎస్. నాయకులు రాంబాబు, వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోయ పులికొండన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలయ్య, మస్తాన్, సి.పై. ఐ .ఎం.రైతు విభాగం నాయకులు సురేష్, మహమ్మద్ ఫర్వేజ్, పట్నం రాముడు తదితరులు పాల్గొన్నారు.

## సుంకులమ్మచౌడమ్మ పూజల్లో పాల్గొన్న సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సుబ్బారెడ్డి

### సీనియర్ టీడీపీ నాయకుడు పోలూరు రాఘవరెడ్డి ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమానికి హాజరు

**డోన్ - నంది పత్రిక అక్టోబర్ 6** బేతంచర్ల పట్టణంలో సీనియర్ టీడీపీ నాయకుడు పోలూరు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సుంకులమ్మచౌడమ్మ పూజా కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి హాజరయ్యారు. పోలూరు రాఘవరెడ్డి ఆహ్వానం మేరకు కార్యక్రమానికి వచ్చిన ఆయనకు నిర్వాహకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సుబ్బారెడ్డి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. సుంకులమ్మ, చౌడమ్మ అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు, ప్రజలపై అమ్మవారి కరుణ ఉండాలని ప్రార్థించారు. అనంతరం సీనియర్ టీడీపీ నాయకుడు పోలూరు రాఘవరెడ్డితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలతో సుబ్బారెడ్డి ఆత్మీయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులు, ప్రజా సమస్యలు, పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మెగా హెల్త్ క్యాంప్‌శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల








**డోన్ - నంది పత్రిక అక్టోబర్ 6** డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌ను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలోని వివిధ విభాగాలను ఎమ్మెల్యే పరిశీలించారు. రోగుల కోసం అందుబాటులో ఉంచిన వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, వైద్యుల సలహా కేంద్రాలు, ప్రత్యేక పరీక్షా విభాగాల గురించి వైద్య సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చిన ప్రజలతో ఎమ్మెల్యే కోట్ల నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా, పరీక్షల కోసం ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయాలను తెలుసుకుని, అవసరమైన వారికి తక్షణ వైద్య సలహాలు అందించాలని అధికారులను సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు ఒకే వేదికపై వివిధ రకాల వైద్య పరీక్షలు అందించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ సులభంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు, కంటి చూపు, మహిళల ఆరోగ్యం, వృద్ధుల ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చున్నారు. ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మెగా హెల్త్ క్యాంప్‌లో సాధారణ వైద్య పరీక్షలతో పాటు రక్తపరీక్షలు, రక్తపోటు, మధుమేహ పరీక్షలు, కంటి పరీక్షలు, మహిళలకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు, వృద్ధులకు ప్రత్యేక వైద్య సలహాలు అందించినట్లు తెలిపారు. అవసరమైన రోగులకు తదుపరి చికిత్స కోసం సంబంధిత వైద్య విభాగాలకు రిఫర్ చేయడంతో పాటు, ఉచితంగా మందులు అందించే ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు వివరించారు. ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు వైద్యులు ప్రజలకు పలు సూచనలు చేశారు.ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం, వైద్య సిబ్బంది సేవలను విస్తరించడం, పేదలకు నాణ్యమైన వైద్యం అందించడం తమ లక్ష్యమన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా డోన్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో మరిన్ని ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలను చేరువ చేస్తామని తెలిపారు. శిబిరానికి వచ్చిన ప్రజలు వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉచితంగా పరీక్షలు, వైద్యుల సలహాలు, మందులు అందించడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, ఆసుపత్రి అధికారులు, సేవా సంకల్ప్ అభియాన్ నిర్వాహకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి




## ఎమ్మెల్యే కోట్లకు వినతిపత్రం అందజేసిన సీఐటీయూ నాయకులు

**డోన్ : నంది పత్రిక, అక్టోబర్ 6:** ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, పని భారాన్ని తగ్గించాలని, అన్ని రకాల సెలవులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ఆశా వర్కర్స్ యూనియన్ పిలుపులో భాగంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య, పట్టణ కార్యదర్శి టి.శివరాం ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. 2026 మార్చిలో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలకు వెంటనే జీవోలు జారీ చేయాలని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల వేతనాలు పెంచి ఏడు సంవత్సరాలు దాటినా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదన్నారు. సుమారు 20 ఏళ్లుగా ఆరోగ్య శాఖలో సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు సెలవులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బందికి అమలవుతున్న విధంగా వారాంతపు సెలవులు, జాతీయ సెలవులు, పండుగ సెలవులు, క్యాజువల్, మెడికల్ లీవులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం చెల్లిస్తున్న రూ.10 వేల వేతనంలోనే పీహెచ్‌సీలు, ఆసుపత్రులకు వెళ్లేందుకు నెలకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు ఖర్చవుతోందని, అందువల్ల టీఏ, డీఏలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్ల సంఖ్యను పెంచి పని ఒత్తిడిని తగ్గించాలని, సంబంధంలేని పనులు అప్పగించకుండా చూడాలని కోరారు. శిక్షణ పొందిన ఏఎన్‌ఎం, జీఎన్‌ఎంలకు పర్మినెంట్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యత కల్పించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా మార్చాలని, రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, నాణ్యమైన మొబైల్ ఫోన్లు, యూనిఫాం అందించాలని, గ్రాట్యుటీపై సీలింగ్ ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.

అనేక సంవత్సరాలుగా సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాల నుంచి స్పందన లేదని నాయకులు తెలిపారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు పి.రామాంజనేయులు, మండల కో-కన్వీనర్ బి.నాగమద్దయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బి.వెంకటేశ్వరమ్మ, జలదుర్గం పీహెచ్‌సీ నాయకులు గార్లదిన్నె లక్ష్మీదేవి, రామకృష్ణాపురం కృష్ణవేణి, బేతంచెర్ల పీహెచ్‌సీ కార్యదర్శి నాగేంద్రమ్మ, రంగాపురం పీహెచ్‌సీ కార్యదర్శి పుష్పావతి తదితరులు పాల్గొన్నారు. డోన్ పాతపేట, రోకలిబండ సత్రం, బేతంచెర్ల, రంగాపురం, జలదుర్గం పీహెచ్‌సీలకు చెందిన ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పెద్దహరివనం వైసిపి సీనియర్ నేత హెచ్ బి వీర రెడ్డి మృతి

### వైసిపి పార్టీకి తీరని లోటు



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని నియోజకవర్గం లోని పెద్ద హరివాణం గ్రామంలో వైసీపీ సీనియర్ నేత హెచ్ బి వీర రెడ్డి 74 అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు ఇది వైసిపి పార్టీకి తీరని లోటు మంచి వైసిపి లీడర్ కోల్పోయామని వైసిపి నేతలు బాధపడ్డారు ఈయన మృతి పట్ల వైసీపీ నేతలు దృక్పంది చేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈయన అంత్యక్రియలు బుధవారం పెద్ద హరివాణం గ్రామంలో జరుగుతాయని కుమారులు కుబేర్నాథ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి తెలిపారు

# రిఫార్మ్ ఉత్సవ్" వాయిదాలి

### నిర్వహణ తేదీ మళ్లీ ప్రకటిస్తాం
### మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



**అమరావతి, అక్టోబరు 06. నంది పత్రిక:**కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన 'నేషనల్ మైనారిటీస్ డెవలప్‌మెంట్ & ఫైనాన్స్ కార్పొరేషన్' (ఎన్.ఎం.డి.ఎఫ్.సి) ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన విజయవాడలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీ రుణాలపై విస్తృత అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో తలపెట్టిన "రిఫార్మ్ ఉత్సవ్" కార్యక్రమం అనివార్య కారణాల వల్ల తాత్కాలికంగా వాయిదా పడినట్లు మైనారిటీ, న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి సిద్ధమైన రాష్ట్రవ్యాప్త మైనారిటీ నోడల్ అధికారులు, నియోజకవర్గ యువతీ యువకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులందరూ ఈ మార్పును గమనించి, సానుకూలంగా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి ఫరూక్ విజ్ఞప్తి చేశారు. రిఫార్మ్ ఉత్సవ్ కు సంబంధించిన తదుపరి నిర్వహణ తేదీ, వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వాయిదా వల్ల కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వం లక్ష్యం పేదల సొంతింటి కల సాకారం





## రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాలలో ఘనంగా 233 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటాం: మంత్రి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 06 ( నంది పత్రిక )** రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు . నంద్యాల మార్కెట్ యార్డులో పేదలకు ఉచిత ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అర్బన్ పరిధిలో 173 మందికి, రూరల్ పరిధిలో 60 మందికి కలిపి మొత్తం 233 మంది అర్హులైన లబ్ధిదారులకు మంత్రి ఫరూక్ చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు . కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమేనని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది ఎంతో కీలకమని, ఆ కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన పేదలకు ఎటువంటి పక్షపాతం లేకుండా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నంద్యాల అర్బన్ పరిధిలో 173 మందికి, రూరల్ పరిధిలో 60 మందికి కలిపి మొత్తం 233 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, సబ్ కలెక్టర్ మనీషా, ట్రైన్ సబ్ కలెక్టర్ ప్రియాంక , టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఎమ్మార్వోలు శ్రీవాణి , శ్రీనివాసులు, ఎంపీడీవో సుగుణ శ్రీ , మాజీ కౌన్సిలర్ మిద్దె ఉసేని , మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి , నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ , అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# వైద్య ఆరోగ్యశాఖలో అన్ని క్యాడర్లకు వెంటనే ప్రమోషన్లు కల్పించాలి -సిఐటియు



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 06. (నంది పత్రిక ):**నంద్యాల-వైద్య ఆరోగ్యశాఖలో అన్ని క్యాడర్లకు వెంటనే ప్రమోషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు నంద్యాల డిఎం అండ్ హెచ్ ఓ శారదాబాయి మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న, బాల వెంకట్ ఏపీ హెల్త్ సెక్రటరీల జిల్లా కార్యదర్శి కే పద్మావతి యూనియన్ నాయకురాల్లో వి సుధా శశికళ విజయలక్ష్మి విజయలక్ష్మీబాయి లతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు గారు మాట్లాడుతూ హెల్త్ సెక్రటరీలను వైద్య ఆరోగ్య శాఖలో విలీనం చేయాలని తల్లి బిడ్డలకు అందించే ప్రతి సర్వీసును యూడ్ (యు- విన్. అన్వల్. ఆర్. సి.హెచ్) యాప్ లలో కాకుండా ఒకే యాప్ లు కల్పించాలనీ అర్హులైన హెల్తు సెక్రటరీలకు ఎంపీహెచ్ఏ (ఫ్) లుగా ప్రమోషన్లు కల్పించాలని యాప్ శ్రీబ సర్వేల పని భారాన్ని వెంటనే తగ్గించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి (ఎఫ్ ఆర్ ఎస్) నుండి మినహాయింపు ఇవ్వాలి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఈనెల 12వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో జిల్లాలో ఉన్నటువంటి హెల్త్ సెక్రెటరీలందరూ పాల్గొనాలని అలాగే 29/ 10 2026 తేదీన విజయవాడలో ధర్నా చౌక్ లో జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో హెల్త్ సెక్రటరీ అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు

# అంగన్వాడి ఉత్సవం- పోషణ మాసం కార్యక్రమం

### తల్లి తర్వాత పిల్లల సంరక్షణ చూసుకునేది అంగన్వాడి టీచర్లు మరియు అంగన్వాడిసహాయకురాలే::: సింగల్ విండో చైర్మన్ ఎ. షహబుద్దిన్.



**నంది పత్రిక ఆత్మకూరు..** ఈరోజు ఆత్మకూర్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కోమలమ్మ ఆధ్వర్యంలో పట్టణంలోని 15వ అంగన్వాడి సెంటర్ నందు టీచర్ మంజులమ్మ అధ్యక్షతన "అంగన్వాడి ఉత్సవం మరియు పోషణ మాసం"అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూర్ సింగిల్ విండో చైర్మన్ ఎ.షహబుద్దిన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూపిల్లలకు తల్లి పాత్ర తర్వాత సంరక్షణ చూసుకునేది అంగన్వాడి టీచర్లుమరియుసహాయకురాలేనిఅన్నారు. అదేవిధంగా సూపర్వైజర్ కోమలమ్మ మాట్లాడుతూ పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం మంచి చదువుతో పాటుసంరక్షణ తో భాగంగా అనేక రకాలుగా పోషణ సంబంధించిన నాణ్యత మైన సరుకులను ఇస్తుందని దానినివినియోగించుకోవాలనిఅన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు అజిమహిద్దిన్, టీచర్ విజయలక్ష్మి,సహాయకురాలు షమీవున్ మరియు అధిక సంఖ్యలో ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

# శుభ్రత భేష్.. వ్యాపారులకు కమిషనర్ శభాష్

### కొండారెడ్డి బురుజు ఫ్లవర్ మార్కెట్ స్వచ్ఛతపై కమిషనర్ సంతృప్తి



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కొండారెడ్డి బురుజు ఫ్లవర్ మార్కెట్ గతంలో అపరిశుభ్రంగా ఉండేది అందరికీ తెలిసిందే. నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి సారించి పరిశుభ్రంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రత్యేక ట్రాలీని ఏర్పాటు చేయడంతో పాటు, పారిశుధ్య కార్మికుడిని ప్రత్యేకంగా విధుల్లో నియమించారు. మార్కెట్‌ను పరిశుభ్రంగా ఉంచాలని వ్యాపారులకు పదేపదే సూచించినప్పటికీ మార్పు రాకపోవడంతో జరిమానాలు సైతం విధించారు. ఈ చర్యల ఫలితంగా ప్రస్తుతం ఫ్లవర్ మార్కెట్ పరిశుభ్రంగా రూపుదిద్దుకుంది. మంగళవారం కమిషనర్ మార్కెట్‌ను పరిశీలించి అక్కడి పరిశుభ్రతను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. శుభ్రతను పాటిస్తున్న వ్యాపారులను అభినందిస్తూ 'గుడ్' అంటూ ప్రశంసించారు. మార్కెట్ పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా చూసుకోవడంతో పాటు, వ్యాపారులు తమ దుకాణాల పరిసరాలను ప్రతిరోజూ శుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పరిశుభ్రతను ఇదే విధంగా కొనసాగించాలని కోరారు. కాగా, అంతకుముందు కమిషనర్ వెంకటరమణ కాలనీలో పారిశుధ్య పనులు, గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ (జీటీఎస్), అలాగే కొండారెడ్డి బురుజు అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, వెహికల్ ఇన్‌చార్జి కురుబ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# సుంకేసుల గ్రామంలో ఘనంగా బీజేపీ మండల విస్తృతస్థాయి సమావేశం

### కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలి
### కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం కర్నూలు రూరల్ మండల పరిధిలోని సుంకేసుల గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ సూచనలతో, కర్నూలు రూరల్ మండల అధ్యక్షులు ఎర్రల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిగెల మురళీకృష్ణ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ ప్రతి ఒక్క పౌరుడిని కలుపుకొని, అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీజేపీ చేస్తున్న కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతరం ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు, యువత, వెనుకబడిన వర్గాలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీతో శనగ విత్తనాల పంపిణీ.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 06 (నంది పత్రిక):** సబ్సిడీతో శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి జి సుమతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ రుద్రవరం మండలానికి రబీ సీజన్ సంబంధించి 35% సబ్సిడీతో శనగ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక క్వింటా శనగ విత్తనాల పూర్తి ధర 9000 రూపాయలు ఇందులో 35% రాయితీ 3150 పోగా రైతు వాటాగా 5,800 రైతు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కావలసిన రైతులు ఆధార్ కార్డు పొలం పాసుపుస్తకం,జిరాక్స్ లతో శనగసాగు చేసే ఆర్.నాగులవరం, ముత్తలూరు, మందలూరు, చిలకలూరు గ్రామాలకు చెందిన రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# బొగ్గు లైన్లో నివసించే ప్రతి ఒక్కరికి రెండు సెంట్ల ఇండ్ల స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని మంత్రి కి సిపిఎం వినతి.

### బొగ్గులైన్ ప్రాంత వాసులు అందరికీ ఒకే చోట స్థలాలను ఇవ్వాలి,కుటుంబాలను విడగొట్టొద్దు.



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 05 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని బొగ్గు లైన్లో నివసించే పేద ప్రజలందరికీ కూటమి ప్రభుత్వం హామీ ప్రకారం ప్రతి ఒక్కరికి రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో న్యాయశాఖ & మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎం.డి. ఫరూక్ కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ, కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, వీరితో పాటు బొగ్గులైన్ ప్రాంతవాసులు వీరన్న, సాయి తో పాటు మహిళలు పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణాన్ని అభివృద్ధి చేయాలని ఇక్కడున్నటువంటి బొగ్గు లైన్ ప్రాంత ప్రజలంతా సహకరించాలి అని చెప్పి అర్భటంగా పనులు మొదలుపెట్టడం జరిగింది. అయితే అక్కడున్న ప్రజలంతా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలంతా ఆందోళన చేపట్టగా రెండు సెంట్లు స్థలము ఇస్తామని, ఇల్లు నిర్మించేందుకు హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా నిధులను ఇస్తామని అదేవిధంగా విద్యుత్తు, నీరు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించినప్పుడు మీ ఇంటిని ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తామని,అప్పటిదాకా మీ ఇళ్లను పడగొట్టబోమని మంత్రి ఫరూక్ , జిల్లా కలెక్టర్ చెప్పడం జరిగింది. వీరితో పాటుగా మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, హౌసింగ్ డి.ఈ, ఎలక్ట్రికల్ అధికారులంతా ఒక కమిటీగా పి జి ఆర్ ఎస్ సెంటనరీ హాల్ లో కూర్చుని బొగ్గులైన్ లో నివసించే ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి రెండు సెంట్ల స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా రోడ్డు కాలువలు వీధిలైట్లు నీరు కరెంటు లాంటి సమస్యలను పరిష్కారం చేస్తామని హామీని ఇవ్వడం జరిగింది అదేవిధంగా మాకు టిట్కో గృహాలు వద్దు అని ఆరోజు ప్రజలంతా చెప్పగా మీకందరికీ టిడ్కో గృహాలను ఇవ్వబోము ఇంటి స్థలాలే ఇస్తాము. గతంలో ఒక సెంటు ఇచ్చినవారికి వాటిని కొట్టి వేసి రెండు సెంట్లు స్థలం ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలియజేయడంతో ప్రజలంతా ఆందోళనను విరమించుకోవడం జరిగింది. కావున ఇప్పుడు గతంలో ఇచ్చిన హామీ ప్రకారము బొగ్గు లైన్లో నివసించే ప్రజలందరికీ నెరవేర్చాలని సిపిఎం పార్టీగా కోరారు.

# ఇండ్ల పట్టాలు ఇచ్చేవరకు పోరాటం ఆగదు, సిపిఐ





**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ నగరంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ఇండ్ల పట్టాల కొరకు రెండవ రోజు దీక్షలు కొనసాగాయి, ఈ దీక్షా శిబిరానికి ఎస్డిపిఐ నగర నాయకులు సంపూర్ణ మద్ద తెలియజేశారు ఈ దీక్షా శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ పార్టీ నగర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణారెడ్డి చాంద్ బాషా అర్షద్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబంలో పెద్ద కొడుకుగా ఉంటానని ప్రతి నిరుద్యోగుకి తాను పెద్దన్నగా నిలుస్తానని అదేవిధంగా ప్రతి నిరుపేదకు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు మరియు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇస్తానని ఎన్నికల ముందర ఇచ్చినటువంటి హామీ నెరవేరకపోవడంతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడింది మీరు రాజకీయ నిరుద్యోగులుగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు మీరు రాజకీయ ఉద్యోగులుగా మారిన తర్వాత తుంగలో తొక్కారు అయితే మీరు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకపోతే ప్రజలు చూస్తూ ఊరు కోరని ఇప్పుడు వచ్చే స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ సంస్థల ఎలక్షన్లలో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని రెండున్నర సంవత్సరం గడుస్తా ఉన్న కేవలం రెండు సెంట్లు స్థలం ఇవ్వడానికి జాప్యం చేస్తా ఉన్నారు మీ స్వలాభం కోసం రాజకీయ లబ్ధి కోసం ఎకరాలు ఎకరాలు కార్పొరేట్ సంస్థలకు మీ అనుయాయులకు కట్ట పెట్టేందుకు దానికి చూపిన శ్రద్ధ మీరు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చడంలో చూపిస్తే పేదల జీవితాల్లో వెలుగులు నింపిన వారవుతారని మీ 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు పనికొస్తాదని లేకపోతే ఈ అనుభవం కల్లబొళ్ళు హామీలు ఇవ్వడానికి ప్రజలను మభ్యపెట్టడానికి అదేవిధంగా మరోసారి మీరు ఇంటి దగ్గరే కూర్చోబెట్టడానికి పనికొస్తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు ఇప్పటికైనా వచ్చే రెండు సంవత్సరాలలో పేదోడికి తలదాచుకునేందుకు రెండు సెంట్లు స్థలం ఇవ్వడంతో పాటు ఇండ్లు నిర్మించుకునే దానికి తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర తరహా ఆరు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలని అదేవిధంగా మీరు అధికారంలో ఉన్నప్పుడు డీ డీ లు కట్టించుకుని టిడుకో గృహాల నిర్మాణం చేపట్టారు 12 సంవత్సరాల అవుతున్న ఇప్పటిదాకా ఆ గృహాలు పూర్తికాక లబ్ధిదారులకు అందక లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే టిడుకో గృహాలను పూర్తి చేసి లబిదారులకు అందించాలని సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పినటువంటి హామీని కూడా త్వరగా అమలు చేయాలని అదేవిధంగా గత ప్రభుత్వాలు నిర్మించి వదిలేసిన ఇందిరమ్మ గృహాలకు మౌలిక సదుపాయాల అవసరాల నిమిత్తం తగినంత బడ్జెట్ విడుదల చేసి పేదోడి సొంతింటి కలలను నెరవేర్చి కుటుంబంలో పెద్దన్నగా ఇంటికి పెద్ద కొడుకుగా మీరు ఇచ్చినటువంటి వాగ్దానాన్ని నెరవేర్చుకోవాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులను ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగర సహాయ కార్యదర్శి సి మహేష్ నగర్ కార్యవర్గ సభ్యులు వెంకటేష్ అన్వర్ కిట్టు రామచంద్రుడు నల్లన్న భద్ర కుమార్ ఆటో యూనియన్ నాయకులు మరియు పేద ప్రజలు చదువుల రామయ్య కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ప్రయాణికుల రద్దీ కి అనుగుణంగా బస్సు సర్వీసులు పెంచాలి - ఏపీ మహిళా సమాఖ్య



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో కర్నూలు ఆర్టీసీ డిపో ముందర ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి నగర కార్యదర్శి వి భారతి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రావణ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో భాగమైన స్త్రీ శక్తి పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని అలాగే సీఎం పీఎం సభలు జరిగినప్పుడు అత్యధికంగా బస్సులను తరలిస్తున్నారని వాళ్ల సొంత మీటింగ్ ల కోసం బస్సులు తీసుకువెళ్లడం ద్వారా ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాగే బస్టాండ్లలో బస్సులు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని రెండు మూడు బస్సుల్లో ఎక్కే జనం ఒకటే బస్సులో ఎక్కుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అలాగే శ్రీ శక్తి పథకం వచ్చినప్పటి నుంచి బస్సు డ్రైవర్లు కండక్టర్లు పూర్తిగా మహిళలను గౌరవించడం అనేది మరిచిపోయారు వారి బస్సుల్లోనే స్త్రీలను గౌరవించండి అని రాసినప్పటికీ కూడా వాళ్ళు డ్రైవర్లు కండక్టర్లు మహిళలను పురుగుల కన్నా హీనంగా చూస్తున్నారని ఇవన్నీ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల రద్దీ అనుగుణంగా బస్సులను నడిపే దానికోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనన్ని ఎక్కువ సర్వీసులను నడిపేటట్లు చూడాలని ప్రభుత్వం ఆలోచన చేసి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పక్క రాష్ట్రం తెలంగాణ తరహా కొత్త బస్సు సర్వీసులు పెంచి జనాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమం అనంతరం డిపో మేనేజర్ అయినటువంటి అన్నపూర్ణమ్మ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నగర నాయకులు ధనలక్ష్మి కోటమ్మ సుధాదేవి రబియా మునెమ్మ అంజనమ్మ జ్యోతిబాయి వరలక్ష్మి చంద్ర లీల అలాగే పార్టీ నాయకులు శ్రీనివాసరావు భద్ర కుమారు ప్రజానాట్యమండలి నాగరాజు రైతు సంఘం కల్లూరు మండలం కార్యదర్శి రాముడు మరియు మహిళలు ఈ ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ ఆటోలతో చెత్తసేకరణ మరింత పటిష్టం



## రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు నగరంలో కొత్తగా ఎలక్ట్రిక్ ఆటోలు అందుబాటులోకి రావడంతో ఇంటింటి చెత్తసేకరణ మరింత పటిష్టంగా జరుగుతోందని, ఇంటింటి చెత్తసేకరణపై ప్రజాభిప్రాయ సేకరణలో 5.6 శాతం మెరుగుదల నమోదైందని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. మంగళవారం వెంకటరమణ కాలనీలో విశాల్ మార్ట్ వెనుక, జొహరాపురం రోడ్డులో ఉన్న జీటీఎస్ స్టేషన్‌లను కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి పట్టాభిరామ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పర్యావరణహితంగా ఇంటింటి చెత్తసేకరణ చేపట్టడమే లక్ష్యంగా ఎలక్ట్రిక్ ఆటోలను తీసుకొచ్చామని, వాటి ఫలితంగా నగరాలు, పట్టణాల్లో ఇంటింటి చెత్తసేకరణ మెరుగుపడుతోందన్నారు. కర్నూలులో 5.6 శాతం మెరుగుదల నమోదవడం ఈ-ఆటోల పనితీరుకు నిదర్శనమన్నారు. 100 శాతం ఇంటింటి చెత్తసేకరణే లక్ష్యంగా నిర్ణీత మార్గాల్లో ఎలక్ట్రిక్ ఆటోలు తిరుగుతూ ప్రతిరోజూ ఇళ్ల వద్దకే చేరుకుని తడి, పొడి చెత్తను సేకరిస్తున్నాయన్నారు. ప్రతి రోజూ నగరంలో 225 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని, ఇవన్నీ డంప్‌యార్డుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, కమిషనర్ చల్లా ఓబులేసు ప్రత్యేక చొరవ తీసుకుని జీటీఎస్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కర్నూలు నగరానికి 91 ఆటోలు మంజూరు చేశామని, ఇప్పటికే 40 ఆటోలు వచ్చాయని, మిగిలినవి సైతం ఈ నెలాఖరులోగా వస్తాయన్నారు. నగరంలో ఉత్పత్తయ్యే చెత్తను ఎప్పటికప్పుడు రీసైక్లింగ్ చేసేందుకు గార్గేయపురం డంప్‌యార్డులో 9.5 ఎకరాల విస్తీర్ణంలో రూ.8 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని, ఈ ప్లాంట్ ద్వారా ప్రతిరోజూ 200 మెట్రిక్ టన్నుల చెత్తను శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేసి పునర్వినియోగానికి అనువుగా మారుస్తామన్నారు. పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. మరో ఏడాదిన్నరలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం పూర్తవుతుందని, ఇలా 100 శాతం ఇంటింటి చెత్తసేకరణ నుంచి ఘన వ్యర్థాల నిర్వహణ వరకు రూ.కోట్ల రూపాయలు వెచ్చించి పూర్తిస్థాయి ప్రాజెక్టులను సమర్థవంతంగా చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పంతో ఇవన్నీ సాధ్యమవుతున్నాయన్నారు. రాబోయే మూడు నెలల్లో 100 శాతం ఇంటింటి చెత్తసేకరణ జరగబోతోందని, ప్రజలు సైతం తమ ఇళ్ల వద్దే హోం కంపోస్టింగ్ చేయాలని కోరారు. అనంతరం జొహరాపురం డంప్‌యార్డులో బయోమైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. బయోమైనింగ్ పూర్తయిన స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించుకునేలా స్థానిక ప్రజాప్రతినిధుల సూచనల ప్రకారం ప్రణాళికలు రూపొందించుకోవాలని, మిగిలిన 1.18 లక్షల మెట్రిక్ టన్నుల బయోమైనింగ్‌ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, పబ్లిక్ హెల్త్ ఎంఈ గుర్రప్ప యాదవ్, నగరపాలక ఎంఈ గిరిరాజ్, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, ఏఈ వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో రూ.6,700 కోట్ల పెట్టుబడులకు శ్రీ సిమెంట్స్ ఆసక్తి

## మంత్రి టీజీ భరత్ తో చర్చించిన కంపెనీ ప్రతినిధులు

## కడప, పల్నాడు, అనకాపల్లిలో పెట్టుబడులకు కంపెనీ ఆసక్తి

## దాదాపు 3 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



**కర్నూల్ సిటీ నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్‌లో తమ పెట్టుబడులను మరింత విస్తరించేందుకు శ్రీ సిమెంట్స్ లిమిటెడ్ కంపెనీ ముందుకు వచ్చినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. విశాఖపట్నంలో మంత్రిని శ్రీ సిమెంట్స్ కంపెనీ ప్రతినిధులు కలిసి రాష్ట్రంలో పెట్టుబడుల విస్తరణపై చర్చించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రాష్ట్రంలో రూ.6,700 కోట్ల పెట్టుబడులతో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు మంత్రికి తెలిపారు. ముఖ్యంగా కడప, పల్నాడు, అనకాపల్లి జిల్లాల్లో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీ ఆసక్తిగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ పెట్టుబడులు కార్యరూపం దాల్చితే దాదాపు 3 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు పలు ప్రముఖ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని మంత్రి టీజీ భరత్ తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. శ్రీ సిమెంట్స్ ప్రతిపాదిత పెట్టుబడులతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో వైస్ చైర్మన్ ప్రశాంత్ బాబు, ప్రెసిడెంట్ కార్పొరేట్ అఫైర్స్ గౌరవ్ జైన్ ఉన్నారు.

# నల్లమల జంగల్ సఫారీ ప్రారంభం వర్చువల్‌గా ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్





## ప్రకృతి ప్రేమికులకు కొత్త పర్యాటక ఆకర్షణ

**వెలుగోడు (అక్టోబర్ 06) నంది పత్రిక:** అటవీ శాఖ – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రాజెక్ట్ టైగర్ (ఆత్మకూరు – వెలుగోడు రేంజ్) ఆధ్వర్యంలో వెలుగోడులో నూతనంగా ఏర్పాటు చేసిన "నల్లమల జంగిల్ సఫారీ" మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు.

**స్థానికంగా ప్రారంభోత్సవం:** స్థానికంగా నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో ప్రాజెక్ట్ టైగర్ (ఆత్మకూరు) ఇన్‌ఛార్జ్ డిప్యూటీ డైరెక్టర్ మహమ్మద్ షేక్, అబ్దుల్ రవూఫ్, ఐ.ఎఫ్.ఎస్. మరియు శ్రీశైలం సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ బబిత కుమారి, ఐ.ఎఫ్.ఎస్. ముఖ్య అతిథులుగా పాల్గొని సఫారీ కౌంటర్‌ను, సఫారీ వాహనాన్ని జండా ఊపి ప్రారంభించారు. దీంతో వెలుగోడు ప్రాంతంలో నల్లమల జంగిల్ సఫారీ సేవలు అధికారికంగా అందుబాటులోకి వచ్చాయి.

**సఫారీ ముఖ్య ఉద్దేశం:** నల్లమల అడవులలోని ప్రకృతి అందాలు, వన్యప్రాణులు మరియు జీవ వైవిధ్యాన్ని ప్రజలకు పరిచయం చేయడంతో పాటు, ప్రకృతి పర్యాటకం (ఈకో టూరిజం), వన్యప్రాణి సంరక్షణపై అవగాహన మరియు పర్యావరణ విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నల్లమల జంగిల్ సఫారీని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

**పర్యాటకులకు అద్భుత అవకాశం:** నల్లమల జంగిల్ సఫారీ ద్వారా సందర్శకులకు అడవుల సహజ సౌందర్యాన్ని, జీవ వైవిధ్యాన్ని మరియు వన్యప్రాణుల ఆవాసాలను సురక్షితమైన, నియంత్రిత మరియు పర్యావరణహిత పద్ధతిలో వీక్షించే అవకాశం లభిస్తుంది. సఫారీ మార్గం ద్వారా ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు.



**అటవీ శాఖ ఏర్పాట్లు & సూచనలు:** సఫారీ నిర్వహణకు అటవీ శాఖ తరపున ప్రత్యేక సఫారీ వాహనాలు, శిక్షణ పొందిన సఫారీ గైడ్లు మరియు సందర్శకులకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేశారు. సఫారీ సమయంలో పర్యాటకులు అటవీ శాఖ సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ వన్యప్రాణులు, సందర్శకుల భద్రతకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. శ్రీరాములు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్. గోపి, అటవీ శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, సఫారీ గైడ్లు మరియు వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఈర్లదిన్నె గ్రామంలో ఘనంగా అంగన్వాడీల మహోత్సవం

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం, సి.బెళగల్ మండలం పరిధిలోని ఈర్లదిన్నె గ్రామంలో అంగన్వాడీల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అంగన్వాడీల జిల్లా కన్వీనర్, కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈర్లదిన్నె గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం నం.1 ఆఇడి : 13081348 మరియు కేంద్రం నం.2ఆఇడి : 13081658 లను సందర్శించి కేంద్రాల్లోని పరిస్థితులను పరిశీలించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం, దాని నాణ్యత, పంపిణీ విధానం గురించి అంగన్వాడీ సిబ్బంది, లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు, కేంద్రాల్లో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పరిగెల మురళీకృష్ణ మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం, సంక్షేమ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడమే అంగన్వాడీల మహోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 25 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న అంగన్వాడీ టీచర్ కి శాలువాతో సత్కటించారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షులు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు , సి.బెళగల్ మండల అధ్యక్షులు చిన్న సోమన్న ,నాగప్ప, ముసన్నా,వాసు, మోహన్, సోమశేఖర్, సోముడు,విశ్వనాథ్, రాముడు మరియు బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

పరకాల ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడబ్ల్యూయూఎస్‌డబ్ల్యూఎఫ్ ఐక్య కూటమి అభ్యర్థుల తరఫున పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. రీజియన్ క్లాస్ సీరియల్ నెంబర్ 6, స్టేట్ క్లాస్ సీరియల్ నెంబర్ 3 బాణం గుర్తుపై ఓటు వేసి ఐక్య కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆర్టీసీ కార్మికులను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న ఐక్య కూటమి అభ్యర్థులకు ప్రతి ఒక్క కార్మికుడు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా పనిచేస్తోందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు ఆర్టీసీ కార్మికుల ఎన్నికలను అడ్డుకుని, వారి సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు ప్రజాస్వామ్య హక్కులు కల్పిస్తూ, వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతోందని అన్నారు.

ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా నిలిచి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా, టీడబ్ల్యూయూఎస్‌డబ్ల్యూఎఫ్ ఐక్య కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో పరకాల ఆర్టీసీ డిపోను మరింత అభివృద్ధి చేసి, కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం





## - ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**కొత్తపల్లి - నంది పత్రిక :** గ్రామాలను అభివృద్ధి చేయడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు మంగళవారం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా మండలంలోని ఎదురుపాడు గ్రామంలో తహసిల్దార్ ఉమారాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాస్ బుక్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో ఎంపీడీవో మేరీ ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు పార్టీలకతీతంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు అభివృద్ధిని చూస్తూ ఓర్వలేక గ్రామాల్లో రాజకీయ విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం, రైతుల భూ యాజమాన్య హక్కును కూడా ప్రభుత్వం చేతుల్లోకి తీసుకోవడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం రైతుల భూ యాజమాన్య హక్కును తిరిగి రైతులకు హక్కు కల్పించిందన్నారు రైతు పాసుబుక్కుల మీద అప్పటి ముఖ్యమంత్రి ఫోటో తొలగించి రాజముద్ర తో కూడిన పాస్ బుక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం చెంచు గిరిజనుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చెంచు గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. గిరిజనుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా ముందుకు పోవడం జరుగుతుందన్నారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు, రైతులకు ఆయిల్ ఇంజన్లు, తైవాన్ స్ప్రేయర్లు, చెట్ల నరికివేత యంత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. వీటి ద్వారా గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు అలాగే రహదారులు లేని చెంచు గిరిజన గూడెం లకు ప్రత్యేక నిధులు కేటాయించి రహదారులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలలో టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ క్లస్టర్ ఇంచార్జి నారాపురెడ్డి నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ కో క్లస్టర్ అమర్నాథ్ యాదవ్ టిడిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, జడ్డు వెంకటరెడ్డి, మద్దిలేటి యాదవ్, జిఎండి రఫీ, బుచ్చిరెడ్డి, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రహీం ఖాన్, రవి యాదవ్, మోహన్ యాదవ్, జానకి రాముడు, డిప్యూటీ ఎంపీడీవోలు సుబ్బారావు, శర్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జుబేర్ వ్యవసాయ అధికారి అమీ రున్నిసా బేగం ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగేశ్వరమ్మ, కుమారి ఏపీవో విమలమ్మ, ఐటిడిఈ ఏపీవో రాజు నాయక్ ఉపాధి సిబ్బంది వీఆర్వోలు పలు శాఖల అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# దంపు యార్డ్ ను దూర ప్రాంతానికి తరలించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం,,,సిపిఎం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** గూడూరు పట్టణంలోని మునగాల రోడ్డులో ఉన్న డంపు యార్డును దూర ప్రాంతానికి తరలించి పడమర బీసీ కాలనీ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని లేకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే, మోహన్ అన్నారు,,పడమర బీసీ కాలనీ, ప్రజలకు అనారోగ్యానికి గురి చేస్తున్న డంపు యార్డును దూర ప్రాంతానికి తరలించాలని గూడూరు సిపిఎం ఆధ్వర్యంలో పడమర బీసీ కాలనీ ప్రజలు డంపు యార్డ్ దగ్గర రాస్తారోకో కార్యక్రమం చేయడం జరిగింది,, ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి

**జే,మోహన్, మాట్లాడుతూ...** మునగాల రోడ్డులో ఉన్న డంపు యార్డ్ వలన వచ్చే దుర్వాసనతో పడమర బీసీ కాలనీలోని ప్రజలు, మరియు ఈ రహదారిలో వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, డంపుయార్డ్ ఏర్పాటు చేసినప్పటి నుంచి పడమర బీసీ కాలనీలోని ప్రజలు ఈ డంపు యార్డ్ నుంచి వచ్చే దుర్గంధం వలన అనారోగ్యానికి గురై హాస్పిటల్ పాలయ్యారని, కొంతమందికి డెంగ్యూ జ్వరాలు కూడా సోకాయని, డంపు యార్డ్ నుంచి వచ్చే దుర్గంధం వలన పడమర బీసీ కాలనీ ప్రజలు ఎవరు కూడా ఇండ్లలో ఉండలేకపోతున్నారని, పడమర బీసీ కాలనీ ప్రజల అనారోగ్యాలను గురి చేసే డంపు యార్డును దూర ప్రాంతానికి తరలించాలని సిపిఎం పార్టీగా అనేక దఫాలుగా మున్సిపల్ అధికారులకు ప్రజాప్రతినిధులకు, తెలియజేశామని, కానీ మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారని, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పడమర బీసీ కాలనీ ప్రజల అనారోగ్యాలకు గురి చేసే డంపు యార్డ్ ను దూర ప్రాంతానికి తరలించి ప్రజల ప్రాణాలు కాపాడాలని, లేనిపక్షంలో పడమర బీసీ కాలనీ ప్రజలందరికి కలుపుకొని మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు, ఈ సందర్భంగా పడమర బీసీ కాలనీ పెద్దలు వీర కృష్ణ గౌడ్, గోవిందరెడ్డి, గొల్ల మధు లు మాట్లాడుతూ... డంపు యార్డ్ ఏర్పాటు చేసినప్పటి నుండి దాని నుంచి వచ్చే దుర్వాసనతో పడమర బీసీ కాలనీలోని అనేకమంది ప్రజలు డెంగ్యూ జ్వరాల బారిన పడ్డారని, ఇప్పటికీ కూడా కాలనీ ప్రజలు అనారోగ్యాలకు గురై హాస్పటల్లో చేరుతున్నామని, డంప్ యార్డ్ ను ఇతర ప్రాంతానికి తరలించాలని మున్సిపల్ అధికారులకు, గత పాలకుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని, డంప్యాడ్ వల్ల మా కాలనీలో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని డంప్యాడును దూర ప్రాంతానికి తరలించాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి దృష్టికి తీసుకువెళ్లామని ఆయన కూడా సమస్యను పరిష్కరిస్తామని చెప్పి దాదాపు సంవత్సరకాలం దాటిపోయిన ఇప్పటిదాకా పరిష్కారం కాలేదని, ఇప్పటికైనా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చొరవ తీసుకొని డంపు యార్డును దూర ప్రాంతానికి తరలించి పడమర బీసీ కాలనీ ప్రజల ఆరోగ్యము ప్రాణాలు కాపాడాలని ఆ విధంగా ఎమ్మెల్యే ని కోరుతున్నామని వారు తెలిపారు,, ఈ కార్యక్రమంలో గూడూరు సిపిఎం నాయకులు దానమన్న, కృప, నాగేష్, సురేష్, పడమర బీసీ కాలనీ ప్రజలు మాధవి, గొల్ల సవరమ్మ, కృష్ణవేణి, కురువ సురేష్, చాకలి లక్ష్మీదేవి, డీలర్ ప్రభాకర్,హమాలీ సంఘం నాయకులు కొమ్మురాజు, చిన్న రాజు, పూల రవి, అబ్రహం, ఏసేపు, ప్రభుదాస్, మరియు పడమర బీసీ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాలాయ పల్లె పాఠశాల విద్యార్థులకు థైరాయిడ్ స్క్రీనింగ్ పరీక్షలు



**కాశినాయన, అక్టోబర్ 6 (నంది పత్రిక):** మండలంలోని 6 నుండి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరిలో అయోడిన్ లోప రుగ్మతల స్థాయిని అంచనా వేసి వారిలో ఆరోగ్య భరోసా కల్పించడమే "అయోడిన్ లోప రుగ్మతల నియంత్రణ కార్యక్రమం" ముఖ్య ఉద్దేశ్యమని నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్ప తెలిపారు. మంగళవారం కాశినాయన మండలంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల బాలాయ పల్లె నందు హెచ్.ఎం పల్లా దస్తగిరి బాబు ఆధ్వర్యంలో 1 నుండి 5వరకు విద్యార్థులందరికీ థైరాయిడ్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షల ద్వారా అయోడిన్ లోపగ్రస్తులను ముందుగా గుర్తించి వారు వాడే ఉప్పు,మూత్రములను పరీక్షించి, పరీక్షల శాంపిల్స్ ను సేకరించి, వాటిని జిల్లా ఆరోగ్యశాఖకు పంపించడం జరిగింది. కమ్యూనిటీ హెల్త్ వర్కర్ నాగ శిరీష, శ్రీనాథ్ మాట్లాడుతూ...ఈ పరీక్షల ద్వారా మెదడు ఆరోగ్యం దాని పెరుగుదల, వికాసాన్ని ముందుగా గుర్తించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. విద్యార్థులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు శిరీష, శ్రీనాథ్ ఉషారాణి, ప్రసన్నలక్ష్మి, రాణి,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసింవల్లి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలి

## - జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు




**కొత్తపల్లి - నంది పత్రిక :** అడవులకు సమీపంలో నివసిస్తున్న చెంచు గిరిజన గూడెం ప్రజలకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు అన్నారు మంగళవారం మండలంలోని శివపురం చెంచుగూడెం లో గోకవరం వైద్యాధికారి రమ్యకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు మాట్లాడుతూ అడవులకు సమీపంలో ఉన్న చెంచు గిరిజనుల ఆరోగ్యం పై వైద్యులు ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకముందే ఎప్పటికప్పుడు గూడెంలలో గ్రామాలలో తిరిగి వైద్య సేవలు చేయాలి అన్నారు. చెంచు గిరిజనులు జ్వరాలు వచ్చిన వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలి అన్నారు. రెండు, మూడు రోజులు జ్వరాలు అలాగే ఉన్నట్లయితే వెంటనే రక్త పరీక్షలు చేయాలని వైద్యులకు సూచించారు. చెంచులకు రక్త పరీక్షలు చేయగా మలేరియా, టైఫాయిడ్ ఎవరికి నిర్ధారణ కాలేదన్నారు. సీజనల్ వ్యాధులు ఉండడంవల్ల రెండు మూడు రోజులపాటు చెంచుగూడెం లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య అధికారులకు ఆదేశించారు. వైద్యులు ప్రత్యేకంగా చెంచు గిరిజనుల పట్ల పలు జాగ్రత్తలు తీసుకొని వైద్యం చేయాలి అన్నారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. మురికి కుంటలు ఉండకుండా మురికి కుంటలపై దోమల వ్యాప్తిని అరికట్టాలి అన్నారు. ఈ వైద్య ఉచిత శిబిరంలో సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణారెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్ వైద్య సిబ్బంది శ్రీరాములు నాయక్ గోకవరం వైద్య సిబ్బంది మలేరియా సిబ్బంది ఉన్నారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం

### కర్నూలు జిల్లాలో 27 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం

### రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

### వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 267 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు/ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కృష్ణా జిల్లా జనార్థనపురం నుంచి వర్చువల్ గా ప్రారంభించారు.. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలోని 27 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరిత , పత్తికొండ ఎం.ఎల్.ఏ కే.ఈ శ్యామ్ కుమార్ , ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి తో కలిసి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేసి, ప్రతి ఒక్కరికి మెరుగైన ఆరోగ్యాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు...గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రాథమిక వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వారి గ్రామాల సమీపంలోనే అవసరమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రజలకు నిరంతరం ప్రాథమిక ఆరోగ్య సేవలు, వ్యాధుల నివారణ, ఆరోగ్య అవగాహన, అవసరమైన పరీక్షలు, చికిత్స వంటి సేవలను స్థానికంగానే అందించేందుకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు/హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 267 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ప్రారంభం కావడం ద్వారా గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ కానున్నాయన్నారు..ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో 27 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు/హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు ప్రారంభించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఈ కేంద్రాల ద్వారా ప్రజలకు ప్రాథమిక వైద్యం సకాలంలో అందడంతో పాటు, ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి అవసరమైన చికిత్స అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ నాగరాజు ప్రజలకు సూచించారు...ఈ కార్యక్రమంలో డిసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ , డిఎంహెచ్ ఓ డాక్టర్ కామేశ్వర ప్రసాద్ ,డి సి హెచ్ డాక్టర్ జఫ్రాల , డి.టి.సి.ఓ డాక్టర్ భాస్కర్ , కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు పి. శ్రీనివాసులు , వెంకటరాముడు , వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు మంజునాథ్ , రామకృష్ణ , జనసేన ఇంచార్జ్ చింతా సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.




# వికలాంగులకు అండగా ప్రజా ప్రభుత్వం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం వికలాంగులకు అండగా నిలుస్తుందని మైలారం ఉప సర్పంచ్ మస్కి కుమారస్వామి అన్నారు మంగళవారం మైలారం గ్రామంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గ మంజూరు చేయించిన బ్యాటరీ ట్రై సైకిల్ ను వికలాంగుడు బొంతల రవి కి అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పెండెల సదయ్య పల్లెబోయిన రాజు కాంగ్రెస్ నాయకులు మామిడిపల్లి సాంబయ్య అరికెళ్ల సుధాకర్ వెంకటేశ్వర్లు శ్రీరాముల అనిల్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఓడీల సమీక్ష సమావేశం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ధన్వంతరి హాల్‌లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్ని విభాగాల హెచ్ఓడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. వెంకటేశ్వర్లు పలు కీలక అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. 1. కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లే పరిస్థితి ఉన్నందున క్యాజువాలిటీతో పాటు అన్ని విభాగాల్లోనూ వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. 2. రోగికి అవసరం లేకపోయినా ఎక్స్‌రే, స్కానింగ్, ఎంఆర్ఐ తదితర పరీక్షలు రాయకూడదని, అవసరమైన పరీక్షలను మాత్రమే సూచించాలని వైద్యులకు సూచించారు. 3.క్యాజువాలిటీ, ఏ.ఎం.సీ, ఆర్.ఐ.సీ.యూ విభాగాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విభాగ హెచ్.ఓ.డీ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, పీజీ ఇంటర్న్‌ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. 4.రాష్ట్ర ట్రామా రిజిస్ట్రీ కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ఎంపిక కావడం గర్వకారణమని, ఇందుకు అనుగుణంగా సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు. 5.అన్ని విభాగాల్లో హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు, విద్యార్థుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని నర్సింగ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. 6.రాత్రి వేళల్లో అన్ని విభాగాల్లో సిబ్బంది తమ విధుల్లో ఉన్నారా లేదా అనే విషయాన్ని హెచ్.ఓ.డీ లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. 7.ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించిన కేసుల నిర్వహణ మరింత మెరుగుపడటం గొప్ప విషయం అని హర్షం వ్యక్తం చేశారు. 8.అక్టోబర్ నెల మొత్తం బ్రెస్ట్ క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ మాధవి శ్యామల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని మరోసారి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి మెడికవర్ హాస్పిటల్ విరాళం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి మెడికవర్ హాస్పిటల్ వారు మూడు సక్షన్ ఆపరేటర్లు విరాళంగా అందజేశారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ విరాళాన్ని ఆసుపత్రి అవసరాల కోసం అందజేశారు.ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి, రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రైవేట్ ఆసుపత్రులు సహకరించడం అభినందనీయమని సూపరింటెండెంట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు ఆర్.యం.ఓ డా వెంకట రమణ మెడికవర్ హాస్పిటల్ క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డి మరియు ఇతర మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీఆర్ఏల నిరవధిక సమ్మెకు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మద్దతు

**బద్వేల్ అక్టోబర్ 6 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్ వీఆర్ఏ జేఏసీ పిలుపు మేరకు వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మెకు బద్వేల్ తాలూకా కార్యాలయం వద్ద మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింపజేయాలని, ప్రమోషన్లను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద అమలు చేసి డ్రైవర్లు, అటెండర్లు, వాచ్‌మెన్లుగా ప్రమోషన్లు కల్పించాలని, నామినీ వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని వీఆర్ఏలు డిమాండ్ చేస్తున్నారని నాగార్జున రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు నుంచే గ్రామ నౌకర్లుగా పనిచేస్తూ గ్రామాల్లో జరిగే చిన్న సంఘటనలతో పాటు ప్రకృతి వైపరీత్యాల సమాచారాన్ని ముందుగా ప్రభుత్వానికి చేరవేసే బాధ్యతను వీఆర్ఏలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున వీఆర్ఏలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.



# ఉద్యోగుల క్రమశిక్షణా కేసులను త్వరితగతిన పరిష్కరించాలి




### పెండింగ్ కేసులకు 15 రోజుల్లోగా తార్కిక ముగింపు ఇవ్వాలి
### క్రమశిక్షణా కేసులపై ప్రతి నెలా మొదటి వారంలో సమీక్ష నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, అక్టోబరు 06(నంది పత్రిక):-** ఉద్యోగులపై పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణా కేసులను నిర్దేశిత గడువులోగా విచారించి, ప్రతి కేసుకు తార్కిక ముగింపు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. క్రమశిక్షణా కేసుల్లో అనవసర జాప్యం లేకుండా విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ కేసులను 15 రోజుల్లోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉద్యోగుల క్రమశిక్షణా కేసులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితిగతులు, ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డీఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ ఏఓ డి. సుభాకర్ రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.91, 77, 177 ఆదేశాల మేరకు ఉద్యోగుల క్రమశిక్షణా కేసులపై ప్రతి నెల మొదటి వారంలో సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసులను పెండింగ్‌లో ఉంచకుండా, ప్రతి దశలో నిర్దేశిత ప్రక్రియను పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రమశిక్షణా కేసుల్లో పెండెన్సీకి ప్రధానంగా ఐదు దశలు కారణమవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. అభియోగాలు నమోదు చేసినప్పటికీ ఉద్యోగి నుంచి వివరణ రాకపోవడం, వివరణ స్వీకరించినా విచారణాధికారిని నియమించకపోవడం, విచారణాధికారిని నియమించినప్పటికీ విచారణ నివేదిక సమర్పించకపోవడం, విచారణ నివేదిక సమర్పించినా క్రమశిక్షణాధికారి తదుపరి చర్యలు చేపట్టకపోవడం, తుది నిర్ణయం తీసుకోకుండా కేసు పెండింగ్‌లో ఉండటం వంటి కారణాలతో కేసులు జాప్యానికి గురవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. అందువల్ల ప్రతి కేసు ఏ దశలో పెండింగ్‌లో ఉందో గుర్తించి, సంబంధిత అధికారి బాధ్యత తీసుకుని తదుపరి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే అభియోగాలు నమోదు చేసి, విచారణాధికారి నివేదిక సమర్పించిన కేసుల్లో తగిన తుది నిర్ణయం తీసుకుని కేసులకు లాజికల్ కంక్లూజన్ ఇవ్వాలని ఆదేశించారు. అవినీతి సంబంధిత కేసులను ఏడాదిలోపు విచారించి తగిన చర్యలు తీసుకోవాలని, శాఖాపరమైన చర్యలకు గురైన ఉద్యోగుల కేసుల్లో ఆరు నెలల్లోగా విచారణ ప్రక్రియను పూర్తి చేసి, నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అమలుకు సంబంధించిన గడువు నేపథ్యంలో సంబంధిత కేసులు మరింత ఆలస్యమయ్యే అవకాశం లేకుండా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలోని క్రమశిక్షణా కేసుల వివరాలను, ఆయా కేసులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో, ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్‌కు వివరించారు. పెండింగ్ కేసులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.



# 7న నంద్యాల కలెక్టరేట్‌లో ఉద్యోగ మేళా






### అర్హత కలిగిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి:
### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 06(నంది పత్రిక):-** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 7వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు నంద్యాల కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలులో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో అపోలో టైర్స్ లిమిటెడ్ (ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్), టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థలకు సంబంధించిన ఉద్యోగాల కోసం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అపోలో టైర్స్‌లో డిప్లొమా, ఐటీఐ (ఎన్‌సీవీటీ తప్పనిసరి), డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు అవకాశాలు ఉండగా, అభ్యర్థుల వయస్సు 18 నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. శారీరక ప్రమాణాల్లో కనీసం 163 సెం.మీ. ఎత్తు, 50 కిలోల బరువు ఉండాలని సూచించారు. అదేవిధంగా టాటా ఎలక్ట్రానిక్స్‌లో మొబైల్ అసెంబ్లీ విభాగంలో అసోసియేట్ ఉద్యోగాలకు 10వ తరగతి, 12వ తరగతి, డిప్లొమా, ఐటీఐ లేదా ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని, 18 నుంచి 32 సంవత్సరాల వయస్సు కలిగిన వారు హాజరుకావచ్చని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు రెజ్యూమ్/సీవీ, విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువత ముందస్తుగా కౌశలం .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు అందుబాటులోకి వచ్చిన ఈ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ ఎంపిక ప్రక్రియలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

# జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలి






### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో:** జిల్లాలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా జల్ జీవన్ మిషన్ పనులను ప్రణాళికాబద్ధంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లాలో జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధార, నీరు మరియు పారిశుద్ధ్య మిషన్ అమలు పై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద 89 పనులు పురోగతిలో ఉన్నాయని, పురోగతిలో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.70 శాతం వరకు పూర్తైన పనులను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిపై సమగ్ర నివేదిక అందించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.అమరజీవి జలధార కింద 269 పనులు రూ.189.51 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు అయ్యాయని, ఈ పనుల్లో నీటి వనరుల బలోపేతం, అవసరమైన చోట కొత్త నీటి వనరుల ఏర్పాటు, ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ల నిర్మాణం, ప్రధాన మరియు అంతర్గత పంపిణీ పైప్‌లైన్లు, ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్లు వంటి పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. కొత్త బోర్లను ఏర్పాటు చేసే సమయంలో శాస్త్రీయంగా నీటి లభ్యతను నిర్ధారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వేసవిలో కూడా నీరు లభించే అవకాశం ఉన్న ప్రాంతాల్లోనే బోర్లు వేయాలని, కేవలం నిధులు అందుబాటులో ఉన్నాయనే కారణంతో అనవసరంగా బోర్లు ఏర్పాటు చేసి ప్రజాధనాన్ని వృథా చేయరాదని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం తాగునీటి సరఫరాలో పెద్దగా సమస్యలు లేనప్పటికీ, వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా సమస్యాత్మక గ్రామాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎస్‌బీఎం గ్రామీణ్ కార్యక్రమం కింద వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల పురోగతి ప్రస్తుతం 37 శాతంగా ఉందని, దీనిని గణనీయంగా పెంచాలన్నారు.

కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు 58 శాతం పురోగతిలో ఉండగా, మరింత మెరుగైన ఫలితాలు సాధించాలి కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కమ్యూనిటీ సోక్ పిట్ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఈఈ లు, డిఈ లు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ లో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన సదస్సు



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు మెడికల్ కాలేజీ ఆవరణలో ఉన్న గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీలో సూపరింటెండెంట్ పర్యవేక్షణలో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ఆర్ పద్మావతమ్మ ఆధ్వర్యంలో జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ కె మాధవి శ్యామల రొమ్ము క్యాన్సర్ పై నర్సింగ్ విద్యార్థులకు మరియు శానిటేషన్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రొమ్ము లో గడ్డ, ఆకృతిలో మార్పులు, అసాధారణ నొప్పి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో మరియు శానిటేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా ఇంటరాక్షన్ సెషన్ నిర్వహించి, బ్రెస్ట్ క్యాన్సర్‌కు సంబంధించిన వారి సందేహాలకు వైద్యులు సమాధానాలు అందించారు.మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కలిగి, ముందస్తుగా పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ జయరామ్ , నర్సింగ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైతుల ఇబ్బందులు గుర్తించి కంపచెట్లు తొలగించిన జనసేన నాయకులు



**పోరుమామిళ్ల, అక్టోబర్ 6 (నంది పత్రిక)** పోరుమామిళ్ల పంచాయతీలోని మూల వీధి, తంబావీధికి చెందిన రైతుల అభ్యర్థన మేరకు పంట పొలాలకు వెళ్లే దారిలో పేరుకుపోయిన కంపచెట్లను జనసేన పార్టీ నాయకులు తొలగించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారికి ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకులు వెంటనే స్పందించారు. తమ సొంత నిధులతో జేసీబీ సహాయంతో రహదారికి ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి దారిని శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటపాటి వెంకటరామ్, శీలంశెట్టి లక్ష్మయ్య, గంగుల సుబ్బరాయుడు, రాళ్లపల్లి బాలనారాయణ, లక్కడి వంశీ, రామాయణపు రామ్మోహన్, సోమేశ్వర నాగరాజు, రాళ్లపల్లి వెంకటసుబ్బయ్య, రాళ్లపల్లి వెంకటేశ్వర్లు, బుర్ర వెంకటేశ్వర్లు, మేడిశెట్టి శ్రీనివాసులు, గుడిపాటి వెంకటేశ్వర్లు, రామాయపల్లి శ్రీనివాసులు, తోట శశి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగోడు తాగునీటి సమస్యపై ఎస్‌డీపీఐ గళం.





**వెలుగోడు అక్టోబర్ 06నంది పత్రిక:** వెలుగోడు మండల పరిధిలోని ప్రజలకు అందుతున్న తాగునీటి సమస్యలపై సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎస్డిపిఐ నాయకుల బృందం స్థానిక పంప్‌హౌస్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈ పరిశీలనలో పంప్‌హౌస్ వద్ద కంపోజ్‌లో పాచి పేరుకుపోవడం, నీటి లీకేజీలు కావడం, ఎలాంటి పరిశుభ్రత పాటించకపోవడం వంటి తీవ్ర నిర్వహణ లోపాలు వెలుగుచూశాయి. అంతేకాకుండా పంప్‌హౌస్ చుట్టూ రక్షణ కంచె (ఫెన్సింగ్) లేకపోవడంతో, ఆ ప్రాంతంలో మద్యం సేవించే పోకిరీల సంచారం ఎక్కువైందని స్థానికులు నాయకుల దృష్టికి తీసుకెళ్లారు.

**అనారోగ్యాల పాలవుతున్న స్థానికులు:** గత రెండు వారాలుగా కలుషిత నీటి సరఫరా కారణంగా గ్రామంలో అనేకమంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గత 10 ఏళ్లుగా పంప్‌హౌస్‌లో సరైన ఫిల్టరేషన్ (నీటి శుద్ధి) ప్రక్రియ జరగకపోవడం ప్రజ ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఎస్డిపిఐ నాయకులు మండిపడ్డారు.

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడొద్దు శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు అరిఫ్ హుస్సేన్:** ఈ సందర్భంగా శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు అరిఫ్ హుస్సేన్ మాట్లాడుతూ... "ప్రజలకు సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించడం పంచాయతీ, తాగునీటి సరఫరా అధికారుల కనీస బాధ్యత. గత దశాబ్ద కాలంగా ఫిల్టరేషన్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, పంప్‌హౌస్‌లో పాచి పేరుకుపోయి లీకేజీలు అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణం. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పంప్‌హౌస్‌ను శుభ్రపరచాలి. నిలిచిపోయిన ఫిల్టరేషన్ వ్యవస్థను పునరుద్ధరించి, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి" అని డిమాండ్ చేశారు.

**శాశ్వత పరిష్కారం చూపాలి ఎస్డిపిఐ నాయకులు హుస్సేన్:** హుస్సేన్ మాట్లాడుతూ... "తాగునీటి సమస్యను తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా శాశ్వతంగా పరిష్కరించాలి. పంప్‌హౌస్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసి అకతాయిల సంచారాన్ని అరికట్టాలి. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యంతో చెలగాటం ఆడకుండా అధికారులు తక్షణమే యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలి" అని స్పష్టం చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు అరిఫ్ హుస్సేన్ తో పాటు జనరల్ సెక్రటరీ మోయిన్, సెక్రటరీ తౌసీఫ్, కమిటీ సభ్యులు ఇంతియాజ్, ఫజులుల్లా, ఫయాజ్, హుస్సేన్ మరియు పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 06 (నంది పత్రిక):** మండల కేంద్రం రుద్రవరం లోని ఎస్సీ కాలనీకి చెందిన శిరోమణి ( 28) అనే వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై జయప్ప తెలిపారు. ఆయన వివరాల మేరకు సెప్టెంబర్ 21వ తేదీన ఆమె భర్త ప్రసాదు అత్త వేధింపులు తాళలేక పురుగుల మందు తాగిందన్నారు. చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందిందన్నారు. మృతురాలకు ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. ఆమె అన్న కేశాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# చిన్న కంజర్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**పఠాన్ చెరు, అక్టోబర్ 06** పఠాన్ చెరు ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే రేషన్ కార్డులు, చిన్న కంజర్లలో ఇంద్రేశం మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్, 18వ వార్డు భూపాల్ గౌడ్, ఆధ్వర్యంలో చిన్న కంచర్లలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం మీడియా సమావేశం లో కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు. మన గ్రామంలో గత ప్రభుత్వంలో అర్హత ఉన్న కార్డు రాలేని పరిస్థితి, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో గ్రామంలో పాత రేషన్ కార్డులతో పాటు,కొత్తగా 63 మందికి లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దిల్ ఆర్ కృష్ణ, రామచంద్రారెడ్డి, నాగభూషణం, డీలర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ బుధవారం బేతంచెర్లకు రాక.

**బేతంచెర్ల అక్టోబర్ 6 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణం నందున్న తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు, ఉదయం 9 గంటలకు బేతంచెర్ల టౌన్, మరియు, సిమెంట్ నగర్,గూటు పల్లె, గోర్ల గుట్ట,శంకలాపురం,కొనుముల పల్లె, గ్రామ పంచాయతీలకు సంబంధించిన,క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్చార్జిలతో వార్డు మరియు గ్రామ నాయకులతో,డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మరియు డోన్ నియోజక వర్గం, పరిశీలకులు గోవర్ధన్ రెడ్డి రానున్నరని టిడిపి కార్యాలయం వారు మంగళవారం తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల గురించి నాయకులతో కార్యకర్తలతో చర్చించ నున్నారు.కనుక సిమెంట్ నగర్,గోర్లగుట్ట,గూటు పల్లె,శంకలాపురం,కొనుముల పల్లె,గ్రామ పంచాయతీలకు సంబంధించిన నాయకులతో కార్యకర్తలతో బుధవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పైన పేర్కొన్న గ్రామ పంచాయతీ నాయకులతో సమావేశం కానున్నారు.మధ్యాహ్నం ఒంటి గంట నుండి,సాయంత్రం 6 గంటల వరకు బేతంచెర్ల టౌన్ కు సంబంధించిన అన్ని కౌన్సిల్ వార్డుల నాయకులతో కార్యకర్తలతో సమావేశం కానున్నారు. కావున కూటమి నాయకులు కార్యకర్తలు క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్చార్జిలు,బుధవారం(నేడే ) ఉదయం 9గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గరికి రావాల్సిందిగా కోరుతున్నామని బేతంచెర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంవారు తెలిపారు.



## అటవీ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 06 (నంది పత్రిక):** రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం సెక్షన్ సీతల్ బేస్ క్యాంప్ దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రేంజ్ అధికారి ముర్తుజా వలి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా డిడి పిటిసి. చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రుద్రవరం సబ్ డీఎఫ్ ఎస్.బి. శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో 'ఆవాసాల అనుసంధానం – వృద్ధి చెందుతున్న వన్యప్రాణులు' అనే ఇతివృత్తంతో 72వ వన్యప్రాణి వారోత్సవాలను నిర్వహించమన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో అటవీ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది చేస్తున్న కృషిని మరియు సేవలను గౌరవించే ఉద్దేశంతో, అహోబిలం సెక్షన్‌లోని చీతల్ బేస్ క్యాంప్' వద్ద వైద్య శిబిరాన్ని నిర్వహించా మన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అహోబిలం డాక్టర్ లిఖిత్ రెడ్డి అసిస్టెంట్ సివిల్ సర్జన్ సిబ్బందితో అటవీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం రుద్రవరం రేంజ్ లోని చీతల్, సాంబార్, పైథాన్, ఫాల్కన్ , చౌసింగ, వల్చర్ బేస్ క్యాంప్ ప్రొటెక్షన్ వాచర్‌లకు వైద్య కిట్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిర సదుపాయాన్ని రుద్రవరం రేంజ్ సిబ్బంది మరియు ప్రొటెక్షన్ వాచర్స్ వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు పి మాబుఖాన్, వి,జేమ్స్ పాల్ , శ్రీనివాసులు బీట్ ఆఫీసర్లులు ఈ,సురేంద్ర గౌడ్, ఓ.నరసింహారెడ్డి , వీఎస్ నాగ హుస్సేనయ్య రేంజ్ ప్రొటెక్షన్ వాచర్స్ ప్రాథమిక వైద్య కేంద్రశీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మంజునాథ కాలనీ రోడ్లు, కాలువల సమస్యల పరిష్కారానికి టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ హామీ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆదోని పట్టణం లో శ్రీ మంజునాథ ఎస్టేట్ సొసైటీ ప్రతినిధులు శ్రీ మంజునాథ కాలనీలో రోడ్లు, కాలువల నిర్మాణానికి సంబంధించిన సమస్యలను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సొసైటీ ప్రతినిధులు ఆమెకు వివరించారు. సమస్యలను సానుకూలంగా విన్న జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ , సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీ మంజునాథ కాలనీలో రోడ్లు, కాలువల నిర్మాణానికి సంబంధించి త్వరలోనే పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ మురళి, అనిమిరెడ్డి, సొసైటీ సభ్యులు అధ్యక్షులు కె ఎం ఈరన్న, గౌరవాధ్యక్షులు శాంతకుమారి, అధ్యక్షులు శేషప్ప, ఎం హనుమంతు కార్యదర్శి, బి గోపాల్ వైస్ ప్రెసిడెంట్, యు విజయ గోపాల్ వైస్ ప్రెసిడెంట్, కే తిమ్మప్ప జాయింట్ సెక్రెటరీ, కే నాగేంద్ర జాయింట్ సెక్రెటరీ, జి వెంకటేశలు ట్రెజరరీ సభ్యులు పాల్గొన్నారు.



## విదేశీయుల బస వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి.

### 24 గంటల్లోగా ఫారం-సి ద్వారా వివరాలు నమోదు చేయాలి.

### నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా పరిధిలో విద్య, వైద్యం, పర్యాటకం, వ్యాపారం లేదా ఇతర అవసరాల నిమిత్తం వచ్చే విదేశీయులకు వసతి కల్పించే హోటళ్లు, రిసార్టులు, గెస్ట్‌హౌస్‌లు, అద్దె ఇళు ,, అపార్ట్‌మెంట్లు, ఆసుపత్రులు, హాస్టళ్లు, ఆశ్రమాలు, విద్యా సంస్థలు మరియు ఇతర ప్రాంగణాల యజమానులు లేదా బాధ్యులు విదేశీయుల బస వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం తెలిపారు. ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ చట్టం నిబంధనల ప్రకారం విదేశీయుల రాక, బస, నిష్క్రమణ వివరాలను బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ పోర్టల్‌లోని ఫారం–సి (ఫారం –సి ) ద్వారా పూర్తి వివరాలతో 24 గంటల్లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. అవసరమైన వివరాలను సంబంధిత ఎఫ్‌ఆర్‌ఆర్‌ఓ/ఎఫ్‌ఆర్‌ఓ కార్యాలయాలకు సమర్పించాల్సి ఉంటుంది. విదేశీయుల బస వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించినా, నిబంధనలు ఉల్లంఘించినా సంబంధిత యజమానులు లేదా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానా, జైలు శిక్ష లేదా రెండూ విధించే అవకాశం ఉందని తెలిపారు. జిల్లాకు వచ్చే విదేశీయులు చెల్లుబాటయ్యే పాస్‌పోర్టు, వీసా కలిగి ఉండాలని, భారతీయ చట్టాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ స్పష్టం చేశారు. విదేశాల్లో స్థిరపడిన ఓసీఐ (ఓసిఐ ) కార్డుదారులు భారతదేశంలో ఎన్నికల్లో పోటీ చేయడం, ఓటు వేయడం లేదా వ్యవసాయ భూములను కొనుగోలు చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలిపారు. స్థానిక ప్రజలు తమ పరిసరాల్లో నివసిస్తున్న విదేశీయుల గురించి ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే పోలీసులకు టెలిఫోన్ లేదా ఈ–మెయిల్ ద్వారా తెలియజేయవచ్చని కర్నూలు ఎస్పీ సూచించారు. విదేశీయులకు వసతి కల్పించే హోటళ్లు, సంస్థలు, ఇళ్లు మరియు ఇతర ప్రాంగణాల యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కోరారు.

# వ్యర్థాల నిర్వహణతో పర్యావరణ పరిరక్షణ

### రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ల ద్వారా ఘన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించి, వ్యర్థాల ప్రభావంతో పర్యావరణానికి కలిగే నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. మంగళవారం నగర శివార్లలోని గార్గేయపురం డంప్‌యార్డును పట్టాభి, కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి పరిశీలించారు. అక్కడ నిర్మిస్తున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌లను పరిశీలించి, పురోగతిపై ఆరా తీశారు. ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి, వచ్చే నెల నుంచి ప్రాసెసింగ్ చేసేలా పనులు పూర్తి చేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ.. కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా దశాబ్దాలుగా గార్గేయపురం, జొహరాపురం డంప్‌యార్డుల్లో సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో పేరుకుపోయిన 10 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను బయో మైనింగ్ ద్వారా రెమీడియేషన్ చేస్తున్నట్లు తెలిపారు. పాత వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించడంతో పాటు భవిష్యత్తులో చెత్త డంపింగ్ సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. చెత్త డంపింగ్‌కు శాశ్వత ముగింపు పలికి, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో గార్గేయపురం డంప్‌యార్డులో 15 ఎకరాల విస్తీర్ణంలో రూ.330 కోట్ల వ్యయంతో ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేలా అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఆధునిక వ్యర్థాల నిర్వహణలో భాగంగా 9.5 ఎకరాల విస్తీర్ణంలో రూ.8 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రతిరోజూ 200 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేసి, పునర్వినియోగానికి అనువుగా మార్చే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. కర్నూలు నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు చేపడుతున్న ఈ ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని పట్టాభిరామ్ సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగం పెంచాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. డంప్‌యార్డుల్లో పేరుకుపోయిన లెగసీ వ్యర్థాల రెమీడియేషన్‌తో పాటు ఆధునిక వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే కర్నూలు నగరానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నగరాన్ని స్వచ్ఛమైన, పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ప్రజారోగ్య సాంకేతిక ఇంజనీరింగ్ ఈఈ గుర్రప్ప యాదవ్, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఆశావర్కర్స్ కు కనీస వేతనాలు పెంచాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి.... సిఐటీయు



**బనగానపల్లె అక్టోబర్ 6నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం బనగానపల్లె పట్టణం లోని మంత్రి క్యాంపు కార్యాలయం లో మంత్రి జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇంద్రారెడ్డి కి ఆశా వర్కర్స్ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఏం సుధాకర్, జెవి సుబ్బయ్యలు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కి పనిభారం ఎక్కువైందని దానికి తగిన వేతనాలు పెంచాలని అలాగే వారిని పర్మినెంట్ చేయాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని ,జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్స్ పోస్టులు భర్తీ చేయాలని, ఏఎన్ఎం ,జిఎన్ఎమ్ శిక్షణ పొందిన వారికి స్టాఫ్ నర్సులుగా తీసుకొని పర్మినెంట్ చేయాలని, 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అలాగే నాణ్యమైన మొబైల్స్, యూనిఫామ్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రవణమ్మ, సరస్వతి, విజయలక్ష్మి ,మేరీ, విజయ,అరుణ ,లత మరియు ఆశా వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా వరుణ యాగం

### వర్షాలు కురవాలని 3 రోజుల పాటు ప్రత్యేక పూజలు..





**మహానంది అక్టోబర్ 06 (నంది పత్రిక):–** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో వరుణ యాగం మంగళవారం నాడు నిర్వహించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తొలగి, వరుణ దేవుడు కరుణించి విస్తారంగా వర్షాలు కురవాలని ఆలయ అధికారులు, అర్చకులు ఈ ప్రత్యేక యాగాన్ని చేపట్టారు. పాడి పంటలు సమృద్ధిగా పండి, రైతుల కష్టాలు తీరాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ఈ క్రతువును నిర్వహించారు. మూడు రోజుల పాటు సాగనున్న ఈ వరుణ యాగం మొదటి రోజు పూజల్లో మహానంది ఆలయ చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి దంపతులు, మరియు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ పూజలు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించాయి. ముందుగా గణపతి పూజ, పుణ్యాహావాచనం నిర్వహించి యాగాన్ని ప్రారంభించారు. అనంతరం వాస్తు వరుణ పూజలు జరిపారు. మూలవిరాట్టులైన శ్రీ కామేశ్వరి దేవి సమేత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోకకల్యాణార్థం ఆలయ యాగశాలలో రుద్రహోమం, వరుణానువాక హోమాలను వేద పండితులు ఘనంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరవు పరిస్థితులు పోయి, సకాలంలో విస్తారంగా వర్షాలు కురవాలనే సంకల్పంతో మూడు రోజుల పాటు ఈ వరుణ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు పాడిపంటలతో ఆనందంగా ఉండాలని, అన్నదాతల కష్టాలు తీరాలని స్వామి అమ్మవార్లను ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు,సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపల రుగ్మతల నివారణ కార్యక్రమం




**బద్వేల్, అక్టోబర్ 6 (నంది పత్రిక ):** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోటవీధి పరిధిలోని గర్ల్స్ స్కూల్లో 90 మంది విద్యార్థి విద్యార్థులకు థైరాయిడ్ స్క్రీనింగ్ చేసి 9 మంది పిల్లలకు యూరిన్ శాంపిల్ 18 ఇండ్లలో సాల్ట్ శాంపుల్ తీసుకోవడం జరిగింది. అయోడిన్ లోప రుగ్మతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాము. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ శశివర్ధన్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు అయోడిన్ ప్రాముఖ్యతను అయోడిన్ లోపం వల్ల కలిగే సమస్యలు మరియు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా అయోడిన్ కలిగిన ఉప్పును రోజువారి ఆహారంలో ఉపయోగించడం గురించి వివరించారు అయోడిన్ లోపం వల్ల గాయిటర్ అనగా గొంతు కింద థైరాయిడ్ గ్రంధి వాపు పిల్లల శారీరిక మరియు మానసిక సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు రావచ్చు ముఖ్య ఉద్దేశం అయోడిన్ లోపాన్ని నివారించడానికి ప్రతిరోజు అయోడైజెడ్ ఉప్పును ఉపయోగించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎస్ రామయ్య,ఏఎన్ఎం స్వాతి, ఆశాలు అనిత,రాములమ్మ,స్కూల్ టీచర్స్,పాల్గొన్నారు.

## తొట్టిగారిపల్లి పీహెచ్‌సీలో ఉచిత వైద్య శిబిరం

**బద్వేల్ అక్టోబర్ 6 (నంది పత్రిక ):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన మాసోత్సవాలను పురస్కరించుకుని సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. శిబిరంలో సంక్రమణ, అసంక్రమణ వ్యాధులకు సంబంధించి రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్, క్యాన్సర్ తదితర వ్యాధులపై ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించారు. అలాగే పోషకాహార అభియాన్ స్టాల్ ఏర్పాటు చేసి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు తీసుకోవాల్సిన పోషకాహారంపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య పాల్గొని ఐఈసీ కార్యక్రమం ద్వారా సంక్రమణ, అసంక్రమణ వ్యాధుల నివారణ, గర్భిణీలకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. 14 నుంచి 15 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సులోచి, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, విలేజ్ హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్‌ఎంలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# కొత్త పెన్షన్లు తక్షణమే విడుదల చేయాలి.

### కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ ఒకటో తేదీన కొత్త పెన్షన్ లు మంజూరు చేస్తామని చెప్పారని తక్షణమే కొత్త పెన్షన్లు విడుదల చేయాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అక్షరాలు మీసాల సుమలత కోరారు. కర్నూల్ నగరంలోని 48 వ వార్డు రోజా వీధిలో సమావేశం జరిగింది. వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, మానసిక వికలాంగులు, తో పాటు అనేక రకాలైన అర్హులైన పేద ప్రజలు దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొత్త పెన్షన్లు మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోయ బిసమ్మ నాగమద్దమ్మ చిట్టెమ్మ నాగప్ప భాషా పాల్గొన్నారు.

# కల్లూర్ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

### మండల రైతులతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ని కలిసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**కర్నూలు సిటి నంది పత్రిక** కల్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ ఆవరణ లో కల్లూరు మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని, వెంటనే ప్రభుత్వశీ దృష్టికి తీసుకెళ్లాని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కి టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు కానీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కల్లూరు మండలం రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈ ఏడాది వర్షాలు పడక, చెరువులు ఎండిపోయి, భావులు అడుగంటిపోయి కల్లూరు మండలంలోని రైతాంగం స్థితిలో ఉన్నారని తెలిపారు. పొలాల్లో విత్తనాలు మొలకెత్తక, వేసిన పంటలు చేతికి రాక రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని పేర్కొన్నారు. కల్లూరు మండలంలోవర్షాభావం వల్ల ఎకరాలకు ఎకరాలు పంటలు ఎండిపోయాయనీ పెట్టుబడి కూడా తిరిగిరాని పరిస్థితి ఏర్పడింది అన్నారు. పశు వులకు మేత, తాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రభుత్వం తక్షణమే కల్లూరు మండలంలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి తక్షణమే కల్లూరు మండలాన్ని వెంటనే కరువు మండలంగా అధికారికంగా జీవో జారీ చేయాలి అన్నారు బాధిత రైతులందరికీ ఎకరానికి తగినంత ఇన్‌పుట్ సబ్సిడీ (పంట నష్టపరిహారం) చెల్లించాలి. ఉచిత పంటల బీమా వర్తింపజేసి, నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందించాలి. రైతు రుణాలు తక్షణమే రీషెడ్యూల్ చేయాలి, వడ్డీ మినహాయింపు ఇవ్వాలి. ఉపాధి హామీ పథకం కింద పని దినాలను పెంచి ఆదుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కల్లూరు మండల రైతులు ఉలిందకొండ రమణ నాయకల్లు మాదేశ్ చిన్నటేకూరు శేషగిరి లక్ష్మన్న పెద్దటేకూరు మునిస్వామి సురేష్ దొడ్డిపాడు మా భాష పర్ల శేఖర్ మహానంది, సల్కాపురం దేవేంద్ర రెడ్డి గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గూటుపల్లెలో వైఎస్‌ఆర్సిపి గుర్తింపు కార్డుల పంపిణీ.

### పంపిణీ చేసిన వైసీపీసీనియర్ నాయకులు బుగ్గన చంద్రా రెడ్డి.

**బేతంచెర్ల అక్టోబర్ 6 ( నంది పత్రిక ).** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మండల సీనియర్ వైసిపి నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి,మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం బేతంచెర్ల మండల పరిధిలోని గూటుపల్లె గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీరాములు,వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాబోయే స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడు,కార్యకర్తకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని అన్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రమాద సమయంలో అండగా ఉండేందుకు 5 లక్షల రూపాయల బీమా సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సీతారామ చంద్రుడు,జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, కౌన్సిలర్ ఇబ్రహీం,వైసీపీ నాయకులు బుగ్గన కుమార్ రెడ్డి, రియాజ్ మరియు గూటుపల్లె గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

## దసరా మహోత్సవాలకు శ్రీశైల నియోజకవర్గ శాసన సభ్యుల బుడ్డా రాజశేఖర్ రెడ్డి వారికి ఆహ్వానం



**శ్రీశైలం అక్టోబరు 06(నంది పత్రిక)** శ్రీశైల మహాక్షేత్రంలో అక్టోబరు 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దసరా మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా (06.10.2026) శ్రీశైలం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి గారికి విజయవాడలోని వారి నివాసంలో ఆహ్వానపత్రికను అందజేసి దసరా ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. శ్రీశైలదేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, పర్యవేక్షకులు అయ్యన్న, అర్చకస్వాములు, వేదపండితులు శాసనసభ్యుల వారిని కలిసి దసరా మహోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో వేదాశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేయడం జరిగింది.



## దసరా మహోత్సవాలకు గవర్నరు వారికి ఆహ్వానం



**శ్రీశైలం అక్టోబరు 06(నంది పత్రిక)** శ్రీశైల మహాక్షేత్రంలో అక్టోబరు 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దసరా మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా (06.10.2026) లోక్‌భవన్‌లో రాష్ట్ర గౌరవనీయ గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ గారికి ఆహ్వానపత్రికను అందజేసి దసరా ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. శ్రీశైల దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేద పండితులు ముఖ్యమంత్రి గారిని కలిసి దసరా మహోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో గవర్నరు వారికి వేదాశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మవార్ల జ్ఞాపికను ( చిత్రపటాన్ని) అందజేయడం జరిగింది.



## దసరా మహోత్సవాలకు ముఖ్యమంత్రివర్యులకు ఆహ్వానం



**శ్రీశైలం అక్టోబర్ 06(నంది పత్రిక)** శ్రీశైల మహాక్షేత్రంలో అక్టోబరు 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దసరా మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా (06.10.2026) గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీనారా చంద్రబాబునాయుడు గారికి ఆహ్వానపత్రికను అందజేసి దసరా ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. శ్రీశైల నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి, శ్రీశైల దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేద పండితులు ముఖ్యమంత్రి గారిని కలిసి దసరా మహోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో ముఖ్యమంత్రివర్యులకు వేదాశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మవార్ల జ్ఞాపికను ( చిత్రపటాన్ని) అందజేయడం జరిగింది. బ్రహ్మోత్సవాలకు సంబంధించి దేవస్థానం చేస్తున్న ఏర్పాట్లపై గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు అడిగి తెలుసుకున్నారు.



## హామ్ పథకం కింద పరుగులు పెడుతున్న అభివృద్ధి

### 29వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ 6 కోట్లు నిధులు కేటాయింపు

### మంత్రులు అధికారులు వర్చువల్ గా ప్రారంభించిన అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించిన స్థానికులు



**కర్నూలు సిటీ నంది పత్రిక** పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు 29వ డివిజన్ ఇన్చార్జి, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఎస్కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హామ్ పథకం క్రింద విడుదలైన ఆరు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు దాదాపుగా నాలుగు కిలోమీటర్ల సిసి రోడ్లు కు ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్గా భూమి పూజ చేసిన దానిలో భాగంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, మంత్రి టీజీ భరత్ మున్సిపల్ కౌన్సిల్ హాల్లో భూమి పూజ చేసిన కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులు అందరూ కలిసి ఆరు కోట్ల అభివృద్ధి పనులకు శాస్త్రోక్తంగా భూమి పూజ చేశారు. జరిగింది. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ కు సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు 29వ డివిజన్ ప్రజలు పాల్గొని రూ ఆరు కోట్ల నిధులను, అభివృద్ధి పనులను, 29వ డివిజన్ కు కేటాయించినందుకు శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుమ్మరి రామకృష్ణ కుమ్మరి లింగన్న కుమ్మరి నరసింహ బాబు, జి రమేష్, డి బాబు, జయన్న, కుమ్మరి రామచంద్రుడు, వీరేంద్ర కుమార్ సుదర్శన్ చౌదరి మహిళా నాయకురాలు రాణమ్మ గీతమ్మ యూనిట్ ఇన్చార్జి కే రాఘవేంద్రరావు మైనార్టీ నాయకులు సర్దార్ జనసేన 29వ డివిజన్ ఇంచార్జ్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి పనులు చేయడంలో ఎంతగానో సహకరిస్తున్న మున్సిపల్ అధికారులు డి ఈ నరేష్ కి, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి కి 29వ డివిజన్ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు వినతిపత్రం



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 6 నంది పత్రిక** ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు వినతి పత్రం అందజేశారు. ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ మంగళవారం సాయంత్రం ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు ఆశా వర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సానుకూలంగా స్పందిస్తూ ఆశా వర్కర్ల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీనివాసులు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## మహిళల భద్రతకు శక్తి యాప్ అండ

### అత్యవసర పరిస్థితుల్లో 112, 100కు ఫోన్ చేయాలి.. శక్తి టీం అవగాహన



**డోన్ : నంది పత్రిక, అక్టోబర్ 6** డోన్ సబ్ డివిజన్ పరిధిలో మహిళల భద్రత, రక్షణపై పోలీసుశాఖ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఎస్పీ సునీల్ శరన్, డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు డోన్ టౌన్ సీఐ ఇంతియాజ్ భాషా ఆధ్వర్యంలో శక్తి టీం సభ్యులు మంగళవారం పాతపేటలోని మహిళలకు మహిళా భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి టీం సభ్యులు మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీసుశాఖ అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్ వినియోగంపై వివరించారు. మహిళల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా, అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే 112 లేదా 100 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే చిన్నారులపై వేధింపులు, హింస, బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వారు ఆలస్యం చేయకుండా 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫేక్ మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదని మహిళలకు సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని శక్తి టీం సభ్యులు తెలిపారు. ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ సిఐ రాము

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 6, నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాము మంగళవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే ప్రజలకు పోలీసు శాఖ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.



## ఎన్నికల విధులను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించాలి.

### సి డి.ఎం.ఏ. సంపత్ కుమార్.



**తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 6 నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల విధులను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ సంపత్ కుమార్ తెలిపారు. ఎన్నికల విధులపై మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలో వార్డుల విభజన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు తదితర విషయాలను కమిషనర్ ఎం.జయకృష్ణ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 50 వార్డులను 66 వార్డులుగా పెంచుతూ విభజన చేశామని, 304 పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రజల నుండి అభ్యంతరాలను స్వీకరించడం జరిగింది. మొత్తం 290492 ఓటర్లు ఉండగా అందులో మహిళలు 1,47,171, పురుషులు 1,43,292, ఇతరులు 29 మంది ఉన్నారని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు ఆర్.ఓ లు, ఏఆర్ఓ లను నియమించామని తెలిపారు. అలాగే ఎస్.వి. ఆర్ట్స్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సి.డి.ఎం.ఏ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ అత్యంత కీలకమైనదని తెలిపారు. ఎవరెవరికి కేటాయించిన విధులను వారు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ చక్కగా పనిచేయాలని తెలిపారు. అందరూ నిష్పక్షపాతంగా విజయవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు మ్యాప్ సిద్ధం చేయాలని తెలిపారు. ఏ రోజుకారోజు మీ విధులను చక్కగా నిర్వహించాలని తెలిపారు. విధుల్లో ఎవరు పొరపాటు చేసినా శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకమునుపు ఎస్.వి.ఆర్ట్స్ కాలేజీ లోని స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, భరత్ కుమార్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, ఎగ్జామినర్ రామచంద్ర రెడ్డి, ఇంచార్జి డిసిపీ మూర్తి, రవి, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసీపీ పార్వతి ప్రియ, తదితరులు ఉన్నారు.



## జూపాడుబంగ్లా ఇన్చార్జ్ తాసిల్దార్ గా సత్యదీప్.



**జూపాడుబంగ్లా అక్టోబర్ 6 (నంది పత్రిక):** జూపాడు బంగ్లా మండల ఇంచార్జ్ తాసిల్దార్ గా మండల డిప్యూటీ తాసిల్దార్ పి సత్యదీప్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక తాసిల్దార్ కార్యాలయం లో రెవెన్యూ శాఖ అధికారులచే సమావేశము నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామాలలో జరుగుతున్న భూ రీ సర్వే పగడ్బందీగా నిర్వహించాలని, త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల నిర్వహణలో బాధ్యతాయుతంగా పనులు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో భూ రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ నల్లమల్ల నాగన్న, ఆర్ ఐ మొల్ల భాష, వీఆర్వోలు బాలకృష్ణ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి

### సమస్యాత్మక గ్రామాల్లో పల్లె నిద్రలు చేయాలి.

### సమస్యలు గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేయాలి.

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్‌ను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు పరిశీలించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక గ్రామాల పరిస్థితుల పై కర్నూలు తాలూకా సీఐ తేజ మూర్తిని అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక గ్రామాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో పల్లె నిద్రలు నిర్వహించి, గ్రామస్థులతో మమేకమై అక్కడి సమస్యలను తెలుసుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే బీట్ కానిస్టేబుళ్లు తరచుగా గ్రామాలను సందర్శిస్తూ పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు, వివాదాలు లేదా శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలు ఉంటే ముందుగానే గుర్తించాలన్నారు. వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ఎలాంటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు తాలూకా సీఐ తేజ మూర్తి, ఎస్సైలు రామాంజనేయులు, మోహన్ కిషోర్, మల్లికార్జున, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సుంకులా పరమేశ్వరీ దేవి పూజ కార్యక్రమం.



**బేతంచెర్ల అక్టోబర్ 6 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పోలూరు బ్రదర్స్ & సన్స్ మరియు పోలూరు రాఘవరెడ్డి ఆహ్వానం మేరకు సుంకులమ్మ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ హాజరయ్యారు. టిడిపి బేతంచెర్ల పట్టణ అధ్యక్షులు బుగ్గన ప్రసన్న లక్ష్మి, మరియు కూటమి నాయకులు, కార్యాకర్తలు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఇంటికన్నం దొంగల అరెస్ట్

## 20 తులాల బంగారు

## 300 గ్రాముల వెండి స్వాధీనం



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు నాలుగోవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడుమూరు రోడ్ లోని సీతారాం నగర్ లో నివాసం ఉంటున్నటువంటి ఆల్కలీస్ ఫ్యాక్టరీలో పనిచేసే రాఘవేంద్ర వారింట్లో గత ఆదివారం రోజున మధ్యాహ్నం షాపింగ్ కొరకు ఇంటి సభ్యులు అందరూ బయటకు వెళ్ళినప్పుడు సుమారు మూడు నుంచి ఐదు గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి లోకి అక్రమంగా చొరబడి బీరువాలో దాచుకున్న బంగారు వెండి ఆభరణాలు దొంగతనం తీసుకెళ్లారని వచ్చిన ఫిర్యాదు పై నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు పరిచి అందుబాటులో ఉన్నటువంటి సీసీటీవీ ఫుటేజ్ లను సేకరించుకొని వెరిఫై చేస్తున్న క్రమంలో బుధవార పేటకు చెందిన షాకీర్ అనే వ్యక్తి మాకు తన ఇంట్లో కొంత బంగారు నగలను తన కొడుకు తీసుకొచ్చాడని ఆ బంగారు నగలు మాకు అప్ప చెప్పడం జరిగింది. దాని తర్వాత పరారీలో ఉన్న అతని కొడుకుని పట్టుకొని విచారించగా తన స్నేహితులైనటువంటి ఫైజన్ మరియు ఒక మైనర్ బాలుడు తనను ఫ్లోరింగ్ పనికోసమని మధ్యాహ్నం వదిలి ఇంటికి వచ్చే క్రమంలో తాళం వేసి ఉన్న ఇంటిని గమనించి డోర్ తాళాలు పగలగొట్టి లోపలికి వెళ్లి దొంగతనం చేసినట్టుగా అతని మాకు సమాచారం ఇవ్వడంతో దానిపైన బుధవార పేటకు చెందిన ఫైజన్ మరియు మరొక మైనర్ బాలుడు అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్టుగా అంగీకరించడం జరిగింది. వారి వద్ద నుంచి మొత్తం ప్రాపర్టీని అనగా 20 తులాల బంగారు ఆభరణాలు మరియు 30 తులాల వెండి ఆభరణాలని రికవరీ చేసుకుని దొంగతనం చెయ్యడానికి వినియోగించిన ఒక పల్సర్ మోటార్ సైకిల్ నెంబర్ ఏపీ 39 ఎక్స్ 3314 కూడా స్వాధీన పరుచుకొని వారిని మంగళవారం రిమాండ్కు తరలించడం జరిగింది.

**సమాచారం అందించిన షాకీర్ ని** సీఐ విక్రమ సింహ, యస్ ఐ చంద్ర శేఖర్, హెచ్. సి జీనస్, పీసీ లు మురళి, సుబ్బారాయుడు లను డీఏస్పీ రాఘవేంద్ర అభినందించడమైంది.



# రాష్ట్ర భూ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 6 నంది పత్రిక**రాష్ట్ర భూ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జి. జయలక్ష్మి, మంగళవారం అమరావతి సచివాలయం నుండి అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో భూ సమస్యల పరిష్కారం, పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, రెవెన్యూ సమస్యలు, రీ సర్వే, రెవెన్యూ రికార్డుల డిజిటైజేషన్, అటవీ భూముల వివరాలు వెబ్ ల్యాండ్ లో నమోదు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, డి ఆర్ ఓ పి గ్లోరియా, జిల్లా సర్వే అధికారి కె జాషువా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూ పరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ జి జై లక్ష్మి మాట్లాడుతూ ఈ సర్వే ఇన్విటేషన్లు పట్టాదార్ పాస్ పుస్తకాలు జారి భూ సమస్యల పరిష్కారం ప్రభుత్వ భూములు పరిరక్షణ తదితర అంశాలు పై జిల్లాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూరికార్డులు నవీకరణ్యుటేషన్లు రైతులు ఈ కేవైసీ తదితరాంశాల్లో అధికారులు బాధ్యతలుగా వ్యవహరించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వే పనులను నిర్దేశించిన సమయంలో గా పూర్తి చేస్తామన్నారు. పి జి ఆర్ ఎస్ లో అందిన దరఖాస్తుల పై క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారుని కలసి సమస్యలు తెలుసుకుని న్యాయమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు



# దసరా మహోత్సవాలకు అధికారులకు ఆహ్వానం



**శ్రీశైలం అక్టోబరు 06(నంది పత్రిక)** శ్రీశైల మహాక్షేత్రంలో అక్టోబరు 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దసరా మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను, అధికారులను ఆహ్వానించడం జరుగుతోంది. ఇందులో భాగంగా (06.10.2026) నంద్యాలలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా గారికి మరియు జాయింట్ కలెక్టర్ శ్రీ జి. సూరజ్ ధనుంజయ్ వార్లను దేవస్థానం తరుపున ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ చిట్టిబొట్ల భరద్వాజశర్మ, శ్రీ మేడా మురళీధర్, శ్రీమతి జిల్లెల శ్రీదేవి, సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు, అర్చకస్వాములు కలిసి వారిని దసరా మహోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో వేదాశీర్వచనంతో వారికి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

# దసరా ఉత్సవాలకు టిడిపి నేత భార్గవరామ్ ను ఆహ్వానించిన ఆర్యవైశ్య సంఘం



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 6 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో ఈనెల 11 నుండి ప్రారంభమయ్యే శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆళ్లగడ్డ టిడిపి సీనియర్ నాయకులు భార్గవరామ్ ను ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన అమ్మవారి శాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్ బాబు సంఘ సభ్యులు మంగళవారం ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు దసరా ఉత్సవాలకు తప్పనిసరిగా అవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు బైసాని రవి ప్రకాష్ ఉపాధ్యక్షులు గూండా నాగ ప్రదీప్, ఆలువాల శివ చరణ్, నిచ్చెనమెట్ల రామయ్య ,కోశాధికారి రేపాకుల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత సమస్యలపై చర్చ..

# స్థానిక ఎన్నికల్లో యువత పాత్ర కీలకం

## యువజన కాంగ్రెస్ బునియాది శిక్షణ శిబిరంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలుగు విజయ్ కుమార్




**డోన్ - నంది పత్రిక అక్టోబర్ 6** గుంటూరులో ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బునియాది ట్రైనింగ్ క్యాంప్ రెండో రోజు కార్యక్రమాలు కొనసాగాయి. ఈ శిక్షణ శిబిరంలో రాష్ట్రంలోని విద్యార్థులు, యువకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. యువతకు సంబంధించిన విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలుగు విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులు, యువకులు ఎదుర్కొంటున్న సమస్యలను శిబిరంలో రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. యువత సమస్యల పరిష్కారానికి వారి అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికల్లో యువత పాత్ర ఎంతో ప్రాధాన్యమైనదని రాష్ట్ర కమిటీకి వివరించినట్లు చెప్పారు. గ్రామాలు, పట్టణాల్లో యువతను చైతన్యపరచడం, స్థానిక సమస్యలపై అవగాహన కల్పించడం, ప్రజాస్వామ్య ప్రక్రియలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం వంటి అంశాలపై శిక్షణలో చర్చించినట్లు తెలిపారు. రెండో రోజు శిక్షణలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వివిధ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. యువతను రాజకీయ, సామాజిక అంశాలపై మరింత చైతన్యవంతులను చేసేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు దోహదపడతాయని విజయ్ కుమార్ పేర్కొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలను మరింత చేరువచేయటమే లక్ష్యం.



**రాష్ట్రంలో 24 జిల్లాలలో 267 నూతన గ్రామ ఆరోగ్య క్లినిక్ లు ప్రారంభం.**

**గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలకు విలేజ్ హెల్త్ క్లినిక్స్ ను వర్చువల్గా ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**భీమవరం, కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం, బ్యూరో చీఫ్ అక్టోబర్6 నంది పత్రిక** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడం, ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి తగిన వైద్య సలహాలు, చికిత్స అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర స్థాయి నుంచి వర్చువల్ విధానంలో విలేజ్ హెల్త్ క్లినిక్స్ను కృష్ణా జిల్లా, గుడివాడ నియోజకవర్గం, జనార్ధనపురం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలెక్టరేట్ లోని వశిష్ట సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. దీనిలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భీమవరం కలెక్టరేట్ లోని వశిష్ట సమావేశ మందిరంలో నూతన గ్రామ ఆరోగ్య క్లినిక్ ప్రారంభోత్సవ జిల్లా స్థాయి కార్యక్రమమాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ప్రారంభించారు. జిల్లాలో పియం అభిమ్ నిధులతో 12 పనులకు 356 లక్షల రూపాయలు, 15వ ఆర్థిక సంఘం నిధులతో 32 పనులకు 900 లక్షల రూపాయలు, ఎన్ హెచ్ యం నిధులతో 104 పనులకు 793.42 లక్షల రూపాయలు మొత్తం 148 పనులు మంజూరు కాగా 100 పనులు చేపట్టటం జరిగిందని అన్నారు. ఈ పనులకు మొత్తం రూ.20.49. కోట్లుఅంచనా వ్యయం కాగా ఇప్పటివరకు రూ.3.38. కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం వినియోగంలోకి పెనుగొండ మండలం, సిద్ధాంతం పిహెచ్ సి పరిధిలోని తమరాడ గ్రామం, యలమంచిలి మండలం, దొడ్డిపట్ల పి హెచ్ సి పరిధిలో బూరుగుపల్లి గ్రామాలలో నూతన గ్రామ ఆరోగ్య క్లినిక్లు లు సేవలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంపొందించడం, వ్యాధులను ముందుగా గుర్తించి మెరుగైన ఆరోగ్య ఫలితాలు సాధించవచ్చుని అన్నారు. రాష్ట్రంలో 24 జిల్లాలలో 267 నూతన గ్రామ ఆరోగ్య క్లినిక్ లు ప్రారంభించటం జారిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల వారి నివాస ప్రాంతాలకు సమీపంలోనే ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్స్ను ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలను సైతం నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని విలేజ్ హెల్త్ క్లినిక్లను వినియోగించుకోవాలని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్స్ ద్వారా సాధారణ అనారోగ్య సమస్యలకు వైద్య సలహాలు, అవసరమైన ప్రాథమిక చికిత్స, ఆరోగ్య పరీక్షలు, వ్యాధులపై అవగాహన వంటి సేవలను ప్రజలకు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంపొందించడం, వ్యాధులను ముందస్తుగా గుర్తించడం ద్వారా మెరుగైన ఆరోగ్య ఫలితాలు సాధించవచ్చున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగా వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ సులభంగా, సమయానుకూలంగా వైద్య సేవలు అందేలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "ఆరోగ్యవంతమైన గ్రామాలు ఆరోగ్యవంతమైన భారతదేశం" అనే లక్ష్యంతో విలేజ్ హెల్త్ క్లినిక్స్ ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవిబాబు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..




# దసరా, సద్దుల బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

రంగలీల మైదానం, ఉర్సు గుట్ట, కరీమాబాద్, ఉర్సు ప్రాంతంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలు, రావణ వధ కార్యక్రమం మరియు సద్దుల బతుకమ్మ పండగ ఏర్పాట్లపై మాజీ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.దసరా, సద్దుల బతుకమ్మ పండగలకు పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని కొండా సురేఖ సూచించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనే నేపథ్యంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు, బారికేడింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో కూడా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అలాగే రావణ వధ కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ తీగలు, తాత్కాలిక కనెక్షన్లు, లైటింగ్ వ్యవస్థలను ముందుగానే పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు.ఉత్సవ ప్రాంగణంలో నిరంతర తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, వైద్య సదుపాయాలు, అంబులెన్స్లు, అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రవేశనిష్క్రమణ మార్గాలు, అత్యవసర మార్గాలు ముందుగానే గుర్తించి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. జనసమ్మర్థం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజల భద్రతే మొదటి ప్రాధాన్యతగా అధికారులు పనిచేయాలని, ఏ చిన్న లోపం కూడా పండగ సమయంలో ప్రజలకు ఇబ్బందిగా మారకుండా ముందుగానే గుర్తించి పరిష్కరించాలని కొండా సురేఖ స్పష్టం చేశారు. కార్యక్రమాల నిర్వహణ పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సద్దుల బతుకమ్మను తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని, మహిళలు, చిన్నారులు, వృద్ధులు సురక్షితంగా పండగలో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అధికారుల బాధ్యత అని కొండా సురేఖ అన్నారు.దసరా, సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ప్రజలందరూ ఆనందంగా, ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకునేలా ఎటువంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్య శారద పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మున్సిపల్ కమిషనర్ టి. వెంకన్న ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నాగపురి సంజయ్ పాల్గొన్నారు..

# రెండో రోజుకు చేరిన వీఆర్ఏల సహాయ నిరాకరణ ఉద్యమం



**మహానంది అక్టోబర్ 06 (నంది పత్రిక):-** మహానంది మండల గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమం రెండో రోజుకు చేరింది. ఇందులో భాగంగా వీఆర్ఏలు స్థానిక మహానంది తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్షను కొనసాగించారు. తమకు పే స్కేల్ వర్తింపజేయాలని, అర్హులైన వీఆర్ఏలకు వెంటనే ప్రమోషన్లు (పదోన్నతులు) కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సుదీర్ఘకాలంగా నామినీలుగా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలంటూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు నినాదాలు చేశారు.

# మా కష్టాల్లో తోడుగా నిలిచిన నాయకుడి చిత్రం మా ప్రతి షాపులో ఉండాలి..

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ప్రతి సందర్భంలోనూ చేదోడువాదోడుగా నిలుస్తున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి నాయీబ్రాహ్మణ సోదరులు వినూత్న రీతిలో కృతజ్ఞతలు తెలిపారు.

# సురక్షితమైన పని ప్రదేశం ప్రతి మహిళ హక్కు







**పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం2013 ను కచ్చితంగా అమలు చేయాలి**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం, బ్యూరో చీఫ్ అక్టోబర్,6 నంది పత్రిక** ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం గల ప్రతి సంస్థలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేసి, మహిళలకు సురక్షితమైన పని వాతావరణం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు.మంగళవారం పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం2013 అమలు తీరుపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయిలోని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేటు సంస్థలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఫ్యాక్టరీలు, పరిశ్రమలు, అసంఘటిత రంగాల్లో చట్టం అమలు, మహిళల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మహిళ చైర్పర్సన్ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం2013 ను జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను పూర్తిగా నిరోధించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఏమైనా ఫిర్యాదులు వస్తే వాటిని స్వీకరించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని అన్నారు. మహిళలు తాము పనిచేస్తున్న సంస్థల్లో స్వేచ్ఛగా నిర్భయంగా పనిచేసేలా చేయటమే చట్టం యొక్క ప్రధాన ఉద్దేశం అని అన్నారు.మహిళలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా తెలియజేసే విధంగా ప్రతి సంస్థలోను అంతర్గత ఫిర్యాదుల కమిటీ ని ఏర్పాటు చేయాలని తెలిపారు.కమిటీ సభ్యులకుచట్టంలోని నిబంధనలు, ఫిర్యాదుల స్వీకరణ, విచారణ విధానం, బాధిత మహిళల గోప్యత పరిరక్షణ వంటి అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళలకు తాము పనిచేసే సంస్థల్లో సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. బాధితులు తమకు జరిగిన అన్యాయం బయటకు వచ్చి నిర్భయంగా చెప్పుకోవచ్చని, అట్టి వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచటం జరుగుతుందని అన్నారు. మహిళలు తమ సమస్యను పంచుకునే మనో ధైర్యం కలిగి ఉండాలని అన్నారు. దీనికి సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకోవాలని కమిటీ సభ్యులకు తెలిపారు. లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా చట్టబద్ధంగా త్వరితగతిన విచారణ చేపట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులు, పరిశ్రమలు, ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు తదితర సంస్థల్లో చట్టంపై మహిళా సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళల హక్కులు, ఫిర్యాదు చేసే విధానం, రక్షణ చర్యలపై ప్రతి మహిళా ఉద్యోగికి అవగాహన కలిగేలా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఈ చట్టం అన్ని సంస్థల్లో సమర్ధవంతంగా అమలు చేయాలని అన్నారు. మహిళలు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసేలా సానుకూల వాతావరణాన్ని కల్పించడం ప్రతి సంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. వివి సంస్థలలో చట్టం అమలు స్థితి, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ఏర్పాటు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ తదితర అంశాలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి. శ్రీలక్ష్మి, మహిళా కమిషన్ అడ్వైజరి సభ్యురాలు ఆర్. సుయాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిడిపివోలు పాల్గొన్నారు.




# గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ...!

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ప్రతి 2,500 మందికి ఒక ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్**

**కడప జిల్లాలో ఐదు విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ప్రారంభం**



**కడప బ్యూరో చీఫ్, అక్టోబరు 6 నంది పత్రిక:** గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లను విస్తరిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 'ఆరోగ్యం పరమం ధనం' కార్యక్రమంలో భాగంగా.. మంగళవారం గుడివాడ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 165 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్)లను వర్చువల్ విధానంలో ప్రారంభించారు.జిల్లాలో జమ్మలమడుగు డివిజన్‌లోని దేవగుడి-2, బొమ్మేపల్లి, పెద్ద దండ్లూరు, దొరసానిపల్లి, కడప డివిజన్‌లోని చీమలపెంట విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు.ఈ సందర్భంగా కడప జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సభాభవనం నుంచి అధికారులు, వైద్య సిబ్బంది వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ప్రతి గ్రామీణ కుటుంబానికి నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని మంత్రి వర్చువల్ ద్వారా తెలుపుతూ.. హెల్త్ క్లినిక్ ల ప్రారంభోత్సవం చేసుకున్న జిల్లాలు, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి ఆకాంక్షించారు. వర్చువల్ కార్యక్రమం అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. యుగంధర్ మాట్లాడుతూ... ప్రతి 2,500 మంది జనాభాకు ఒక విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా 104 రకాల మందులు, 14 రకాల వైద్య పరీక్షలు, 71 రకాల వైద్య పరికరాలతో ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఎం.ఎల్.హెచ్.పి., ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల ద్వారా మాతా శిశు ఆరోగ్య సేవలు, టీకాలు, సంక్రమణ, అసంక్రమిత వ్యాధుల నివారణతో పాటు మొత్తం 12 రకాల ఆరోగ్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లను సద్వినియోగం చేసుకోవాలని, వీటి ద్వారా ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు మరింత దోహదపడుతుందని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ మద్దయ్య మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 40 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఐదు కేంద్రాలను సోమవారం ప్రారంభించామని, మిగిలిన 35 కేంద్రాలను డిసెంబర్ 2026 నాటికి అన్ని సౌకర్యాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటులో వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ మహమ్మద్ తాహా, డాక్టర్ గీత, డాక్టర్ మల్లేష్, డాక్టర్ ఖాజామొహిద్దీన్, డాక్టర్ చెన్నారెడ్డి, డెమో భారతి, జిల్లా గణాంక అధికారి రమేష్ రెడ్డి, వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వేడుకలు2026





**సీనియర్ సిటిజన్స్ ఫోరం ఏర్పాటు చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవడం అభినందనీయం**

**సీనియర్ సిటిజన్స్ ఫోరంకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది**

**జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ**

**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 6 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం2026 వేడుకలను భీమవరం శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్‌ను జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు తమ సమస్యల పరిష్కారం కోసం జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీకి వినతిపత్రాన్ని అందజేశారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఏర్పాటు చేసుకుని తమ సమస్యలను తామే పరిష్కరించుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వృద్ధాప్యంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు వృద్ధాశ్రమాలు, వయోవృద్ధుల కేంద్రాలు, వివిధ సామాజిక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా వయోవృద్ధుల్లో చైతన్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటిజన్స్ కోసం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సౌకర్యాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా ఫోరం ఒక వేదికగా పనిచేయాలని సూచించారు. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.కోవిడ్ సమయంలో నిలిచిపోయిన రైల్వే పాస్‌లను తిరిగి పునరుద్ధరించాలన్న సీనియర్ సిటిజన్స్ విజ్ఞప్తిని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురిచేస్తే వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వాటి ద్వారా తమ హక్కులను కాపాడుకోవచ్చని సూచించారు. తల్లిదండ్రులకు తెలియకుండా వారి ఆస్తులను పిల్లలు స్వాధీనం చేసుకున్న సందర్భాల్లో చట్టపరమైన మార్గాల ద్వారా ఆస్తులను తిరిగి పొందేందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.సీనియర్ సిటిజన్స్‌ను ఘనంగా సన్మానించే అవకాశం లభించడం సంతోషంగా ఉందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు ఏదైనా సమస్య ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, వాటి సత్వర పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా, భీమవరం నాయకులు, ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి ఉత్సవం సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలు అభినందనీయం**

**ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 6, నంది పత్రిక** పోషణ, మాతృసంరక్షణ, శిశు అభివృద్ధి, మహిళా సాధికారత లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలు ఎంతో అభినంద నీయమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. మంగళవారం ఆళ్లగడ్డ ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ కార్యాలయంలో "అంగన్వాడీ ఉత్సవం – సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా కార్యకర్తలు అర్హులందరికీ చేరువ చేరవేస్తున్నా రన్నారు. ఆళ్లగడ్డలో అంగన్వాడీ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. అనంతరం బెస్ట్ అంగన్వాడీ టీచర్లను, ఆయాలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నూర్జహాన్ బేగం , సిడిపిఒ తెజేశ్వరి, సూపర్ వైజర్స్ పార్వతి, దస్తగిరమ్మ, సుశీల కృష్ణవేణి ప్రభుత్వ వైద్యులు నరసింహా ,గీతిక రెడ్డి, ఆరు మండలాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల హాజరు శాతం పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా కార్యాచరణ**

**పాఠశాలల్లో మౌలిక వసతుల పనులను నాణ్యతతో పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 6 నంది పత్రిక** అమరావతి సచివాలయం నుండి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు జిల్లాల కలెక్టర్లతో విద్యాశాఖకు సంబంధించిన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరును నిరంతరం పర్యవేక్షిస్తూ, గైర్హాజరుకు గల కారణాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.2027 మార్చిలో నిర్వహించనున్న పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి అదనపు బోధన, పునశ్చరణ తరగతులు నిర్వహించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆదేశించారు. సమగ్ర శిక్ష పరిధిలోని పాఠశాలలకు కేటాయించిన నిధులను నిబంధనల మేరకు సక్రమంగా వినియోగించాలని, పాఠశాల అవసరాలకు అనుగుణంగా ప్రతి రూపాయి సద్వినియోగమయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతులు, భవన నిర్మాణాలు, ఇతర మౌలిక వసతుల పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు, పనుల నాణ్యతను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని స్పష్టం చేశారు. అనంతరం పశ్చిమగోదావరి జిల్లాలో విద్యాశాఖకు సంబంధించి జరుగుతున్న పురోగతిపై విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించేలా తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు వివరించారు.

జిల్లాలో బాలికల అక్షరాస్యత రేటు 54 శాతంగా ఉందని తెలిపారు. పీఎం శ్రీ పాఠశాలలకు సంబంధించిన బిల్లులు, ఎస్ఎన్ఏ బిల్లుల పురోగతిని వివరించారు. ఎస్ఎన్ఏ బిల్లులకు సంబంధించి జిల్లా స్థాయిలో అవసరమైన అన్ని వివరాలను నవీకరించి రాష్ట్ర స్థాయి లాగిన్‌కు పంపించామని, ప్రస్తుతం జిల్లాలో ఎలాంటి బిల్లులు పెండింగ్‌లో లేవని తెలిపారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలను తొలగించే ప్రక్రియ కొనసాగుతోందని, జిల్లాలో ఇంకా 22 భవనాలకు సంబంధించిన ప్రక్రియ పెండింగ్‌లో ఉందని తెలిపారు. వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా విద్యాశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించిన ప్రతి అంశంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతం పెంపు, పదో తరగతి ఫలితాల మెరుగుదల, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నిధుల సక్రమ వినియోగం వంటి అంశాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి జిల్లాకు ఉత్తమ ఫలితాలు సాధించేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అనిల్ కుమార్, సమగ్ర శిక్ష పీఓ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



# బిజినెస్

## మళ్లీ ట్రిలియనీర్ అయిన ఎలాన్ మస్క్ రికార్డు స్థాయిలో సంపద!




ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు, టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ మరోసారి ట్రిలియనీర్ల జాబితాలో చేరారు. మూడు నెలల విరామం తర్వాత ఆయన సంపద మళ్లీ 1 ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను దాటింది. స్పేస్‌ఎక్స్, టెస్లా కంపెనీల షేర్ల విలువ గణనీయంగా పెరగడంతో సోమవారం ఒక్కరోజే ఆయన సంపద 65 బిలియన్ డాలర్లు పెరిగింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, మస్క్ ప్రస్తుత ఆస్తి విలువ 1.04 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. ఈ నెల ఆరంభం నుంచి స్పేస్‌ఎక్స్ షేర్లు 13 శాతం, టెస్లా షేర్లు 6.7 శాతం మేర లాభపడ్డాయి. దీంతో ప్రపంచ కుబేరుల జాబితాలో మస్క్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు. రెండో స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్ (సుమారు 371.5 బిలియన్ డాలర్లు) సంపద కంటే మస్క్ ఆస్తి దాదాపు మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ పెరుగుదల వెనుక స్పష్టమైన కారణాలున్నాయి. స్పేస్‌ఎక్స్ కంపెనీలో పెట్టుబడులకు మంచి అవకాశాలున్నాయని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ నివేదిక ఇవ్వడం సానుకూల ప్రభావం చూపింది. దీనికి తోడు, ఇటీవల స్పేస్‌ఎక్స్ నిర్వహించిన 'స్టార్‌షిప్' ఫ్లైట్ టెస్ట్ విజయవంతం కావడం కూడా షేర్ల విలువ పెరిగేందుకు దోహదపడింది. మరోవైపు, టెస్లా కంపెనీ మూడో త్రైమాసికంలో అంచనాలకు మించి వాహనాలను డెలివరీ చేయడంతో శుక్రవారం నాడే మస్క్ సంపదకు 61 బిలియన్ డాలర్లు జతయ్యాయి. 55 ఏళ్ల మస్క్ ఈ ఏడాది జూన్‌లో తొలిసారి ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను దాటి, ఆ ఘనత సాధించిన మొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు.

## టాటా ట్రస్ట్‌లలో ముసలం.. లిస్టింగ్‌పై ట్రస్టీల మధ్య భగ్గుమన్న విభేదాలు




భారత కార్పొరేట్ దిగ్గజం టాటా గ్రూప్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌ను స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ చేసే అంశంపై 'సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్' (ఎస్‌డీటీటీ)లో తీవ్రమైన అభిప్రాయభేదాలు తలెత్తాయి. ట్రస్ట్‌లోని తోటి సభ్యులైన వేణు శ్రీనివాసన్, విజయ్ సింగ్‌లు బోర్డు తీర్మానాలను బలహీ నపరుస్తున్నారని, తమ బాధ్యతలను ఉల్లంఘి స్తున్నారని ఆరోపిస్తూ సీనియర్ ట్రస్టీలు ఒక లేఖ రాసినట్లు 'ఎన్డీటీవీ ప్రాఫిట్' తన కథనంలో వెల్లడిం చింది. ఈ లేఖపై సీనియర్ ట్రస్టీలు నోయెల్ ఎన్ టాటా, డారియస్ జె. ఖంబటా, నెవిల్లే ఎన్. టాటా, భాస్కర్ భట్ సంతకాలు చేశారు. టాటా సన్స్‌ను లిస్టింగ్ చేయకుండా ప్రైవేట్‌గా (అన్‌లిస్టెడ్) కొనసాగి ంచాలనేది చాలా ఏళ్లుగా ట్రస్ట్‌లు, కంపెనీ తీసుకున్న స్థిరమైన నిర్ణయమని వారు తమ లేఖలో స్పష్టం చేశారు. మార్చి 2024లో టాటా సన్స్ బోర్డు కూడా కంపెనీని అన్‌లిస్టెడ్‌గానే ఉంచాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆ తర్వాత జూలై 2025లో సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్ సభ్యులు కూడా ఇదే నిర్ణయాన్ని పునరు ద్ఘాటించారు. ఈ విషయంపై ఆర్బీఐతో చర్చిం చాలని కూడా అంగీకరిం చారు. అయితే, ఈ తీర్మానా లను పక్కనపెట్టి, ట్రస్ట్‌లలో పునఃపరిశీలన కోరకుం డానే వేణు శ్రీనివాసన్, విజయ్ సింగ్‌లు బహిరం౦గా లిస్టింగ్‌కు మద్దతుగా ప్రకటనలు చేయడంపై సీనియర్ ట్రస్టీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వారి చర్యలు ట్రస్ట్ తీర్మానాలకు విఘాతం కలిగిం చడమే కాకుండా, ఆర్బీఐతో జరుపుతున్న చర్చలపై కూడా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్బీఐ నిర్దేశించిన 'నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ' (ఎన్‌బీఎఫ్‌సీ) నిబంధనల నుంచి టాటా సన్స్‌కు మినహాయింపు లభించేలా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు ట్రస్టీలు తెలిపారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 28న టాటా ఎలక్ట్రానిక్స్ సిస్టమ్స్ సొల్యూషన్స్, టాటా కన్సల్టింగ్ ఇంజనీర్స్‌ను టాటా సన్స్‌లో విలీనం చేసే ప్రతిపాదనను కూడా పరిశీలించినట్లు వారు పేర్కొ న్నారు. ఆర్బీఐ నిబంధనలకు అనుగుణంగా కేవలం లిస్టింగ్ మాత్రమే కాకుండా అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను అన్వేషించాలని టాటా సన్స్ బోర్డు తమను కోరిందని, తాము అదే పని చేస్తున్నామని లేఖలో ట్రస్టీలు తమ చర్యలను సమర్థించుకున్నారు. ఈ పరిణామాలు టాటా సన్స్ భవిష్యత్తు, యాజమాన్య హోదాపై ట్రస్ట్‌లోని సభ్యుల మధ్య పెరుగుతున్న విభేదాలను స్పష్టం చేస్తున్నాయి.

## భారత ఆటో రంగంలో ఆల్ టైమ్ రికార్డ్.. సెప్టెంబర్ సేల్స్‌లో సునామీ!



భారత ఆటోమొబైల్ రంగం సెప్టెంబర్ నెలలో సరికొ త్త చరిత్ర సృష్టించింది. పండుగ సీజన్ ప్రారంభం కావడంతో వినియోగదారుల నుంచి బలమైన డిమా ండ్ కనిపించింది. ఫలితంగా, దేశీయ ఆటోమొబైల్ రిటైల్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 25,36,920 యూనిట్లకు చేరాయి. గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే ఇది 31.82 శాతం అధికం. ఈ వివరాలను 'ఫెడరే షన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్' (ఎఫ్ఏడీఏ) తాజాగా విడుదల చేసిన గణాంకాలలో వెల్లడించింది. ఆగస్టు నెలతో పోల్చినా అమ్మకాలు 4.69 శాతం పెరిగాయి. భారత ఆటో పరిశ్రమ చరిత్రలో ఒకే నెలలో, ముఖ్యంగా సెప్టెంబర్‌లో ఈ స్థాయిలో అమ్మకాలు నమోదు కావడం ఇదే తొలిసారి. అయితే, ఈ 31.82 శాతం వార్షిక వృద్ధిని కొంత జాగ్రత్తగా చూడాలని ఫాడా హెచ్చరించింది. గతేడాది సెప్టెంబర్ 2025లో జీఎస్టీ 2.0 అమలు కానుందన్న ఊహాగానాలతో చాలామంది వాహనాల కొనుగోలును వాయిదా వేశారు. దీనివల్ల అప్పుడు అమ్మకాలు తక్కువగా నమోదయ్యాయి. ఈ 'లో-బేస్ ఎఫెక్ట్' కారణంగానే ఈ ఏడాది వృద్ధి శాతం భారీగా కనిపిస్తోందని ఫాడా ప్రెసిడెంట్ సాయి గిరిధర్ వివరించారు. వాస్తవానికి, 2027 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో (ఏప్రిల్-సెప్టెంబర్) మొత్తం అమ్మకాలు 1,55,12,319 యూనిట్లకు చేరడం ఒక ముఖ్యమైన మైలురాయి అని ఆయన పేర్కొన్నారు. ఇది గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 20.77 శాతం వృద్ధి.

## భారత మహిళల జట్టు కొత్త కెప్టెన్ గా స్మృతి మంధాన



భారత మహిళా క్రికెట్ జట్టు నూతన సారథిగా స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన నియమితురాలైంది. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మంగళవారం ప్రకటించింది. ఇప్పటివరకు కెప్టెన్‌గా ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ అన్ని ఫార్మాట్ల సారథ్య బాధ్యతల నుంచి తప్పుకోవడంతో, ఆమె స్థానంలో వైట్-బాల్ క్రికెట్‌కు పూర్తిస్థాయి కెప్టెన్‌గా మంధాన బాధ్యతలు చేపట్టనుంది. 2013లో అంతర్జాతీయ అరంగేట్రం చేసినప్పటి నుంచి జట్టులో కీలక సభ్యురాలిగా కొనసాగుతున్న స్మృతి మంధానకు సారథ్య బాధ్యతలు కొత్తేమీ కాదు. గతంలో ఆమె 18 టీ20లు, నాలుగు వన్డే మ్యాచ్‌లలో భారత జట్టును ముందుండి నడిపించింది. దేశీయ, ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ ఆమె తన నాయకత్వ పటిమను నిరూపించుకున్నారు. ముఖ్యంగా ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును 2024, 2026 సంవత్సరాల్లో విజేతగా నిలిపి టైటిల్స్ అందించింది. తన నియామకంపై స్మృతి మంధాన స్పందిస్తూ, "భారత జట్టుకు నాయకత్వం వహించే అవకాశం లభించడం ఒక ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నాను. నాపై నమ్మకం ఉంచిన బీసీసీఐ, సెలక్టర్లు, సహచర క్రీడాకారిణులు, నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ అందించిన విశేష సేవలను నేను గౌరవిస్తున్నాను. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి, భారత క్రికెట్‌ను మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తాను" అని ఒక ప్రకటనలో పేర్కొంది. స్మృతి మంధాన నియామకంపై బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైకియా హర్షం వ్యక్తం చేశారు. జట్టును విజయపథంలో నడిపించే సత్తా, అపార అనుభవం ఆమెకు ఉన్నాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. గౌహతిలో జరిగిన సమీక్షా సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. త్వరలో ప్రారంభం కానున్న జింబాబ్వే సిరీస్‌తో స్మృతి మంధాన కెప్టెన్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించనుంది.

## కోహ్లీ ఇతరులను భలే అనుకరిస్తాడు.. సినిమాలకు పనికొస్తాడు: ద్రావిడ్



టీమిండియా మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీలో మరో టాలెంట్ ఉందని బ్యాటింగ్ దిగ్గజం రాహుల్ ద్రావిడ్ వెల్లడించాడు. కోహ్లీకి అద్భుతమైన నటన సామర్థ్యం ఉందని, భవిష్యత్తులో బాలీవు డ్‌లోనూ రాణించగలడని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అభిషేక్ బచ్చన్‌తో కలిసి బీబీసీ ఏషియన్ నెట్‌వర్క్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ద్రావిడ్ ఈ విషయాలను పంచుకున్నాడు. "విరాట్‌కు మిమిక్రీ చేసే సత్తా అమోఘం. అతను ఇతరులను చాలా బాగా అనుకరి స్తాడు. యువకుడిగా జట్టులోకి వచ్చినప్పుడు మేమం తా సీనియర్లం. అప్పుడు అతడి మిమిక్రీ నైపుణ్యం చూసి ఆశ్చర్యపోయేవాళ్లం. ఇప్పటికే చాలా యాడ్ ఫిల్మ్‌లో నటించాడు. అందులో అతను దాదాపు ఓ ప్రొఫెషనల్" అని ద్రావిడ్ వ్యాఖ్యా నించాడు. ఒకవేళ కోహ్లీ నటన వైపు వస్తే అతడి భార్య, ప్రముఖ నటి అనుష్క శర్మ టిప్స్ ఇవ్వొచ్చని ఇంటర్వ్యూయర్ సూచించారు. గతంలో ఓ యాడ్ షూటింగ్‌లోనే కోహ్లీ, అనుష్క తొలిసారి కలుసుకున్న విషయం తెలిసిందే. గతంలో సునీల్ గవాస్కర్, సయ్యద్ కిర్మాణీ, అజయ్ జడేజా వంటి వారు నటనలో రాణించ లేకపోయారని ద్రావిడ్ గుర్తుచే శాడు. తనకు మాత్రం నటనపై ఆసక్తి లేదని, తన బలాలు ఏంటో తనకు తెలుసని స్పష్టం చేశాడు. తనకు ఇష్టమైన క్రికెట్ సినిమాల జాబితాలో 'లగాన్', '83', 'ఘూమర్' ఉన్నాయని తెలిపాడు. గతంలో ప్ర ముఖ క్యాస్టింగ్ డైరెక్టర్ ముఖేష్ ఛాబ్రా కూడా కోహ్లీకి మంచి కామెడీ టైమింగ్, నటన, డ్యాన్స్ స్కిల్స్ ఉన్నాయని అభిప్రా యపడ్డారు. అయితే, రిటైర్మెంట్ తర్వాత కూడా క్రికెట్ అంశాలపైనే దృష్టి పెట్టాలని, సినిమాల్లోకి రావద్దని సూచించారు. కోహ్లీ నిజాయతీ పరుడని, అతడికి మోసం చేయడం తెలిదయని కితాబిచ్చారు.

# స్పోర్ట్స్

## టీమిండియా ఆ విధంగా మారడానికి కారణం అతడే: సెహ్వాగ్



భారత క్రికెట్ జట్టును నిర్భయమైన శక్తిగా తీర్చిదిద్దిన ఘనత మాజీ సారథి సౌరవ్ గంగూలీకే దక్కుతుందని టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. ప్రత్యర్థి ఎలా ఆడితే, మనం కూడా అదే శైలిలో దీటుగా బదులివ్వాలనేది 'దాదా' సిద్ధాంతమని, అదే జట్టులో సమూల మార్పులకు కారణమైందని పేర్కొన్నాడు. ప్రస్తుతం తాను హోస్ట్ చేస్తున్న 'రైజ్ అండ్ ఫాల్' అనే రియాలిటీ షో ప్రమోషన్ సందర్భంగా సెహ్వాగ్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "టీమిండియాను భయం ఎరుగని జట్టుగా మార్చిన పూర్తి క్రెడిట్ దాదాకే దక్కుతుంది. అతడు కెప్టెన్సీ పగ్గాలు చేపట్టిన తర్వాత, ప్రత్యర్థి శైలిలోనే మనం కూడా ఆడాలని మాకు స్పష్టంగా దిశానిర్దేశం చేశాడు. ఆస్ట్రేలియా ఆటగాళ్లు స్లెడ్జింగ్ చేస్తే, మనం కూడా అదే స్థాయిలో బదులివ్వాలని, గౌరవం ఇస్తే తిరిగి గౌరవించాలని చెప్పే వాడు. అందుకే, ఆధునిక భారత క్రికెట్ జట్టును నిర్మించిన ప్రధాన శిల్పుల్లో దాదా ఒకరు" అని సెహ్వాగ్ కొనియాడాడు. గంగూలీ నాయకత్వంలో విదేశీ గడ్డపై అత్యధిక మ్యాచ్‌లు గెలవడమే లక్ష్యంగా జట్టు ముందుకు సాగిందని సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. ఇదిలా ఉండగా, 'రైజ్ అండ్ ఫాల్' రియాలిటీ షో రెండో సీజన్‌కు వీరేంద్ర సెహ్వాగ్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు. గత సీజన్‌కు అష్నీర్ గ్రోవర్ హోస్ట్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. 15 మంది కంటెస్టెంట్లు 42 రోజుల పాటు అధికారం, వ్యూహ ప్రతివ్యూహాలతో సాగించే ఈ పోటీలో ఈసారి ప్రేక్షకులు కూడా ఓటింగ్ ద్వారా భాగస్వా ములు కావొచ్చు. బనిజయ్ ఏషియా నిర్మిస్తున్న ఈ షో అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్‌లో ప్రసారం అవుతోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com